epaper.samayamdaily.net APTEL/2006/18267


# సమయం

మన గొంతుకే.. మన పత్రిక | తెలుగు దినపత్రిక

STV SAMAYAM

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 331 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 13 ఆగస్టు 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |




## ఆధార్‌ను పౌరసత్వంగా గుర్తించలేం

- బీహార్ ఓటర్ల జాబితా సవరణ పిటిషన్లపై సుప్రీం విచారణ
- కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని వివరణ
- వివరాలతో సిద్ధంగా ఉండాలని ధర్మాసనం ఆదేశం

02

## కుక్కలను పూర్తిగా నిర్మూలించడం సరికాదు



- వాటికి షెల్టర్లు ఏర్పాటుచేసి, స్టెరైజేషన్ చేయాలి
- కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ అభిప్రాయం
- సుప్రీం ఆదేశాలు పునః పరిశీలించాలన్న అడవి శేష్

04

# 72 గంటలు అలర్ట్‌గా ఉండండి

## మూడు రోజులు అప్రమత్తత అవసరం

- ఉద్యోగులకు మూడురోజుల పాటు సెలవులు రద్దు
- తెలంగాణకు భారీ వర్ష సూచన
- ఇన్‌చార్జి మంత్రులు అలర్ట్‌గా ఉండాలి
- కరెంట్, మంచినీటికి ఇబ్బంది రాకుండా చూడాలి
- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు



**హైదరాబాద్, ఆగస్ట్ 12:** తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

మిగతా 2 లో



## తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

- ఉరుములు,మెరుపులతో వానలు
- ప్రజలు అసవరమైతే తప్ప బయటకు రావద్దు
- ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్న వాతావరణ శాఖ

**హైదరాబాద్, ఆగస్ట్ 12:** తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, అరెంజ్ అలర్టులు జారీ చేసింది. అయితే మరోసారి వాతా వరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ మేరకు ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది.


మిగతా 2 లో



02

## బండికి కేటీఆర్ లీగల్ నోటీసులు

ఫోన్‌ట్యాపింగ్‌లో నిరాధారణ ఆరోపణలు చేశారంటూ ఫైర్



## ఏసీబీకి చిక్కిన మహిళా ఉద్యోగి

అసైన్డ్ భూమి విషయంలో లంచం డిమాండ్ రూ.15 వేలు తీసుకుంటూ పట్టివేత

04




## 'సృష్టి' కేసు సిట్ కు బదిలీ

- ఇప్పటి వరకు 25 మంది అరెస్ట్
- నార్త్‌జోన్‌డీసీపీ రష్మీ పెరుమాళ్

.. వివరాలు 2లో



02

## ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి

- వనరులను సద్వినియోగం చేసేలా ప్రణాళికలు
- అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ ఫారెస్టులకు సౌకర్యాలు
- అటవీశాఖపై సమీక్షలో సీఎం రేవంత్ సూచనలు

రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సింగపూర్ వంటి దేశాల్లో 30 ఎకరాల్లోనే నైట్ సఫారీలు ఉన్నాయని... మన దగ్గర భారీ విస్తీర్ణాల్లో అటవీ ప్రాంతాలు.. అందులోనే నదులు, జలపాతాలు ఉన్నందున మనకు ఉన్న వనరులను సద్వినియోగం చేసే ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు.


## గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి

గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం సరికాదంటూ ఓ వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

- ఆపాలంటూ హైకోర్టులో పిటిషన్
- ప్రభుత్వానికి కోర్టు నోటీసులు

02






## సీబీఐకి న్యాయవాద దంపతుల హత్య కేసు

02

## చందానగర్‌లో భారీ దోపిడీ

- ఖజానా జ్యువెలర్స్‌పై కాల్పులు
- బంగారం, వెండి, నగదు అపహరణ
- రంగంలోకి దిగిన పోలీసులు.. గాలింపు ముమ్మరం



చందానగర్‌లోని ఖజానా జ్యువెలర్స్ షాపులో కొంతమంది దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. ఒక్కసారిగా దుకాణం లోపలికి ప్రవేశించిన దొంగలు తుపాకులతో బెదిరింపులకు దిగారు. అక్కడున్న సిబ్బంది బెదిరించి పెద్దఎత్తున నగలు ఎత్తుకెళ్లారు.

03



## సమర్థులమే

మంత్రి పదవిపై మరోమారు రాజగోపాల్ కన్నుబున్సు


03

## ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్ కేసుల పరిష్కారం

- ఎనిమీ ప్రాపర్టీ ఆస్తులు గుర్తించి తగు చర్యలు
- ఉన్నతాధికారులతో సమీక్షించిన కేంద్రమంత్రి బండి సంజయ్



03



04

## 2.17 లక్షల ఫేక్ కరెన్సీ స్వాధీనం




# ‘సృష్టి’ కేసు సిట్ కు బదిలీ

**ఇకపై అన్నీ ప్రత్యేక బృందమే చూసుకుంటుంది**

**ఇప్పటి వరకు 25 మందిని అరెస్ట్‌చేశాం • నార్త్‌జోన్‌డీసీపీ రష్మీ పెరుమాళ్**

**హైదరాబాద్, ఆగస్ట్ 12 :** సృష్టి ఫెర్టిలిటీ స్కాం కేసును ప్రభుత్వం సిట్‌కు అప్పగించింది. ఇందులో అనేక దందాలు తోడవ్వడంతో దీనిపై లోతైన విచారణ కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును సిట్‌కు అప్పగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మంగళవారంఈ కేసుకు సంబంధించిన విషయాలను హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ మీడియాకు వెల్లడించారు. సృష్టి కేసును సీసీఎస్ సిట్‌కి బదిలీ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో 25 మంది నిందితులను అరెస్ట్ చేశామని వెల్లడించారు. సృష్టి కేసులో 8ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని వివరించారు. ఓకేసులో సృష్టి యాజమాన్యం బాధితులకు చనిపోయిన బిడ్డను చూపించారని చెప్పుకొచ్చారు. మరో కేసులో రూ.15 లక్షలు ఎక్కువగా ఇవ్వాలని సృష్టి యాజమాన్యం డిమాండ్ చేసిందని తెలిపారు డీసీపీ రష్మీ పెరుమాళ్. విశాఖపట్నంలో కూడా సరోగసీ పేరుతో మోసం చేశారని డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు. బాధితులకు ఇచ్చిన బేబీ గర్ల్‌కి డీఎన్ఏ టెస్ట్ చేసి సరి పోల్చినప్పుడు ఈ వ్యవహారం బయట పడిందని వెల్లడించారు. ఈ కేసులో చాలామంది డాక్టర్ల ప్రమేయం ఉందని తెలిపారు. విశాఖపట్నంలోని డాక్టర్లు విద్యులత, రవిను అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. వైజాగ్‌కి చెందిన డాక్టర్ విద్యులతతో పాటు డాక్టర్ రవి, డాక్టర్ ఉషను అరెస్ట్ చేశామని వివరించారు. సికింద్రాబాద్‌లో ఉన్న హాస్పిటల్‌ను కేవలం కన్సల్టెన్సీగా మాత్రమే వాడుకున్నారని గుర్తుచేశారు. ఇక్కడ పేరుతో శాంపిల్స్ తీసుకుంటున్నారని చెప్పారు. మిగతా సరోగసీ ప్రాసెస్ అంతా వైజాగ్‌లో చేస్తున్నారని తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు 25 మందిని అరెస్ట్ చేశామని వెల్లడించారు డీసీపీ రష్మీ పెరుమాళ్. వీరిలో చాలామంది మహిళలు ఉన్నారని, మహిళా నిందితుల్లో చాలామంది అండాలు అమ్ముకున్న వారు ఉన్నారని, సరోగసీ తల్లులుగా నటించిన వాళ్లు ఉన్నారని తెలిపారు. ఎవరైనా దంపతులు సరోగసీ కోసం అప్రోచ్ అవగానే.. వాళ్లకు కొన్నిరోజుల తర్వాత ఒక ఫేక్ అల్ట్రా స్కాన్ రిపోర్ట్ పంపుతారని చెప్పుకొచ్చారు. సరోగసీ పద్ధతిలో మీకు పుట్టబోయే పాప స్కానింగ్ రిపోర్ట్ అని చెబుతారని అన్నారు. అదే సమయంలో డాక్టర్ నమ్రత ఏజెంట్లు ఓ గర్భిణిని వెతికి పెడతారని తెలిపారు. 9 నెలల తర్వాత వైజాగ్‌లో డెలివరీ చేసి.. ఆ శిశువును సరోగసీ ద్వారా పుట్టిన పాప అని చెప్పి దంపతులకు అప్పగిస్తారని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు.

# ఏసీబీకి చిక్కిన మహిళా ఉద్యోగి



**వికారాబాద్, ఆగస్ట్ 12:** తెలంగాణ వ్యాప్తంగా అవినీతి అధికారుల గుండెల్లో ఏసీబీ గుబులు పుట్టిస్తోంది. లంచం తీసుకుంటున్న ప్రభుత్వ అధికారుల భరతం పడుతోంది. ఫిర్యాదులు వచ్చిన వెంటనే రంగంలోకి దిగి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంటోంది. అయినా ప్రభుత్వ అధికారుల తీరు మారడం లేదు. లంచాల కోసం టేబుల్ కింద చేయిపెడుతున్నారు. తాజాగా వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో ఏసీబీ అధికారులకు ఓ మహిళా ఉద్యోగి లంచం తీసుకుంటూ దొరికింది. రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం.. రెవెన్యూ సెక్షన్‌లో పనిచేస్తున్న సుజాత అనే మహిళా ఉద్యోగిని రూ.15 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. నవాబుపేట మండల పరిధిలోని రెండు ఎకరాల అసైన్డ్ భూమి విషయంలో తహశీల్దార్ కార్యాలయానికి ప్రొసిడింగ్ కాపీ పంపించడానికి మహిళా ఉద్యోగి సుజాత 20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసింది . కలెక్టర్ సంతకం కోసం టేబుల్ మీద ఫైల్ పెట్టడానికి 5 వేల రూపాయలు ముందుగానే ఫోన్ పే ద్వారా తీసుకుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏసీబీకి ప్రభుత్వం ఫ్రీహ్యాండ్ ఇచ్చింది. అవినీతి అధికారులు ఏ శాఖలో ఉన్నా.. ఏ హోదాలో ఉన్నా.. ఉపేక్షించొద్దని తేల్చిచెప్పింది. ఫిర్యాదులు రాగానే వెంటనే రంగంలోకి దిగాలని ఆదేశించింది. దీంతో లంచాల విషయం తెలిస్తే తమకు సమాచారం అందించాలంటూ టోల్ ఫ్రీ నంబర్ కు, వాట్సాప్ నంబర్ ను జనంలోకి విస్తృతంగా ఏసీబీ అధికారులు తీసుకెళ్తున్నారు.

# గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి

**ఆపాలంటూ హైకోర్టులో పిటిషన్ • ప్రభుత్వానికి కోర్టు నోటీసులు**



**హైదరాబాద్, ఆగస్ట్ 12:** గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం సరికాదంటూ ఓ వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. గోషామహల్ స్టేడియంలో కొత్త భవనం నిర్మించి ఉస్మానియా ఆస్పత్రిని అక్కడికి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాము అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. స్టేడియానికి చెందిన స్థలాన్ని ఆస్పత్రి కోసం బదలాయిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, పట్టణ ప్రాంతాల అభివృద్ధి చట్టాలకు విరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆ స్టేడియంలో పాఠశాల ఉందని, విద్యార్థులకు చెందిన ఆటస్థలంలో ఆస్పత్రి నిర్మాణం సరికాదన్నారు. ప్రస్తుతం మైదానం కూల్చివేత పనులు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ఇతర పాఠశాలల్లో సర్దుబాటు చేసినట్లు అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. పేదలకు వైద్య సదుపాయం అందించడానికే ఆస్పత్రి నిర్మాణం జరుగుతోందన్నారు. ఎంత స్థలంలో నిర్మాణం చేపడుతున్నారని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ఎంత స్థలంలో కడుతున్నాం.. ఎంత ఖాళీ స్థలం ఉంటుంది తదితర పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయడానికి గడువు కావాలని ఏజీ కోరారు. దీనికి అనుమతిస్తూ విచారణను సెప్టెంబర్ 26కు వాయిదా వేసింది. ఆలోగా ఆస్పత్రి తరలింపునకు సంబంధించి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

# 72 గంటలు అలర్ట్‌గా ఉండండి

మొదటి పేజీ తరువాయి

మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర



సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ-సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు. ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.

# ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి



**హైదరాబాద్,ఆగస్ట్ 12:** రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సింగపూర్ వంటి దేశాల్లో 30 ఎకరాల్లోనే నైట్ సఫారీలు ఉన్నాయని... మన దగ్గర భారీ విస్తీర్ణాల్లో అటవీ ప్రాంతాలు.. అందులోనే నదులు, జలపాతాలు ఉన్నందున మనకు ఉన్న వనరులను సద్వినియోగం చేసే ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. అటవీ శాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. మన దగ్గర అమ్రాబాద్, కవ్వాల్ -టైగర్ రిజర్వ్ ఫారెస్టులున్నా తెలంగాణ వాసులు ఇతర రాష్ట్రాల్లోని బందీపూర్, తడోబా వంటి ప్రాంతాలకు పులుల సందర్శనకు వెళుతున్నారని సీఎం అన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సందర్శకుల సంఖ్య పెంచేలా సౌకర్యాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. అటవీ, రెవెన్యూ శాఖల మధ్య భూ వివాదాల పరిష్కారానికి సంయుక్త సర్వే చేపట్టాలని సీఎం సూచించారు. కలెక్టర్లు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వరంగల్ కాకతీయ జూ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో పెద్ద నగరమైన వరంగల్‌లో జూ ను ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు. అటవీ జంతువుల దాడిలో మృతిచెందిన లేదా గాయపడిన వారికి, పశువులు, పెంపుడు జంతువులు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందుకు సీఎం ఆర్ఎఫ్ నుంచి అవసరమైన మేరకు నిధులు వినియోగించుకోవాలని సీఎం సూచించారు. అటవీ శాఖ పరిధిలో చేపడుతున్న రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతుల విషయంలో అటవీ శాఖ, ఆయా పనులు చేపడుతున్న శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీఎం సూచించారు. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నుంచి అనుమతులను సాధ్యమైనంత త్వరగా సాధించాలన్నారు. అడవుల్లో వన్య ప్రాణుల సంరక్షణ, వాటి కదలికలను గమనించేందుకు ఏర్పాటు- చేసిన కెమెరాలన్నింటిని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలని సీఎం ఆదేశించారు. అటవీ శాఖలో అధికారుల కొరతపైనా సీఎం ఆరా తీశారు. రాష్ట్రానికి తగిన సంఖ్యలో ఐఎఫ్ఎస్ అధికారుల కేటాయింపుపై కేంద్రంతో సంప్రదించాలని సీఎస్‌కు సూచించారు. అటవీ శాఖలో ప్రమోషన్లు... ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖలో ఉత్తమ పని తీరు కనబర్చుతున్న వారికి అవార్డులను ఇచ్చే పక్రియను పునరుద్ధరించాలని సీఎం సూచించారు. సమీక్షలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, పీసీసీఎఫ్ డాక్టర్ సి.సువర్ణ, పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) ఎలుసింగ్ మేరు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# సీబీఐకి న్యాయవాద దంపతుల హత్య కేసు

**స్వాగతించిన మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, ఆగస్ట్ 12:** న్యాయవాదులు గట్టు వామనరావు దంపతుల హత్యకేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్ అబిడ్స్‌లోని ఓ కార్యక్రమానికి హాజరైన మంత్రి.. ఈ విషయంపై మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో వామనరావు దంపతులను దారుణంగా హత్య చేస్తే విచారణ కూడా సరిగ్గా చేపట్టలేదని మంత్రి విమర్శించారు. దీంతో వామనరావు తండ్రి వెంకటరావు సుప్రీంకోర్టును ఆశ్రయించారని తెలిపారు. సుప్రీంకోర్టు తాజాగా ఈ కేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. వారి హత్యలో గత ప్రభుత్వంలోని కొంతమంది పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందని, దోషులు ఎంతటివారైనా చట్టం నుంచి తప్పించుకోలేరన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. న్యాయవాదుల రక్షణ కోసం, చట్టం తెచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# ఆధార్‌ను పౌరసత్వంగా గుర్తించలేం

**బీహార్ ఓటర్ల జాబితా సవరణ పిటిషన్లపై సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 12:** బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే సరైన వివరాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం సూచించింది. విచారణ క్రమంలో ఆర్జేడీ నేత మనోజ్ ఝా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ పేర్కొందని, కానీ వారు సజీవంగా ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. మరో సందర్భంలో.. బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని ఆరోపించారు. అయితే.. ఇటువంటి పక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు- ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చని.. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి 'సుప్రీం' ధర్మాసనం సూచించింది. ఎస్ఐఆర్ పక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారు; గతంలో నమోదైన మరణాల సంఖ్య; ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది. బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే. అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా.. బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఆధార్ సేవలను కీలకమైన గుర్తింపు డాక్యుమెంట్‌గానే పరిగణనలోకి తీసుకుంటున్నామని, భారతదేశ పౌరసత్వానికి అది కచ్చితమైన రుజువు కాదని, సరైన వెరిఫికేషన్ తప్పనిసరని ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న వైఖరిని సుప్రీంకోర్టు సమర్థించింది. బిహార్ ప్రత్యేక సమగ్ర సవరణ కు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఆధార్‌ను కంక్లూజివ్ ప్రూఫ్‌గా ఆమోదించలేమని ఎన్నికల కమిషన్ చెప్పడం సరైనదేనని జస్టిస్ సూర్య కాంత్ అన్నారు. ఓటర్ వెరిఫికేషన్ పక్రియను చేపట్టే అధికారం ఈసీఐకి ఉందా అనే ప్రాథమిక అంశాన్ని నిర్ణయించాల్సి ఉంటుందని జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. అలాంటి అధికారం లేనట్టయితే ఈ అంశం ఇక్కడితో ముగుస్తుందని, ఆ అధికారం ఈసీఐకి ఉన్నట్లయితే ఓటర్ వెరిఫికేషన్ పక్రియపై ఎలాంటి అభ్యంతరాలు ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబాల్ తన వాదన వినిపిస్తూ, 1950 తర్వాత పుట్టిన ప్రతివ్యక్తి భారతదేశ పౌరుడేనని, అయితే ప్రస్తుతం జరుగుతున్న ఎక్సర్‌సైజ్‌లో విధానపరమైన తీవ్ర తప్పిదాలున్నాయని అన్నారు. ఉదాహరణగా ఒక చిన్న అసెంబ్లీ నియోజకవర్గంలో నివసిస్తున్న 12 మందిని చనిపోయినట్టు- పేర్కొన్నారని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించ లేదని అన్నారు. పోల్ ప్యానల్ సరైన విధానాన్ని అనుసరించకపోవడం వల్ల పెద్ద సంఖ్యలో ఓటర్ల తొలగింపు జరిగిందని, ముఖ్యంగా అవసరమైన దరఖాస్తులు సమర్పించలేక పోయిన వారిపై ఈ ప్రభావం ఉంటుందని అన్నారు. 2003 ఓటర్ల జాబితాలో పేరున్న వారిని కూడా కొత్తగా ఫామ్‌లు సమర్పించమనడం, అలా చేయని పక్షంలో రెసిడెన్స్‌లో ఎలాంటి మార్పు లేనప్పటికీ వారిని తొలగించడం జరుగుతుందన్నారు. ఈసీఐ ప్రకటించిన గణాంకాల ప్రకారం 7.24 కోట్ల మంది అవసరమైన ఫామ్స్ దాఖలు చేశారని, అయినా 65 లక్షల మంది ఓటర్ల పేర్లు సరైన వెరిఫికేషన్ లేకుండా తొలగించారని అన్నారు. పేర్ల తొలగింపును బలపరచే ఎలాంటి సర్వే నిర్వహించ లేదని అఫిడవిట్‌లో ఎన్నికల కమిషన్ అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటువంటి పక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్టు-, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్టు- ప్రకటించడం వంటి తప్పదాలని సరిదిద్ద వచ్చన్నారు. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని కోర్టుకు విన్నవించారు. ఈ క్రమంలోనే వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. ఇదిలా ఉండగా.. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. ఈ నెల 1న ముసాయిదా జాబితాను ప్రచురించారు. ఎస్ఐఆర్ పక్రియ చేపట్టక ముందు రాష్ట్రంలో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లుగా ఉండగా, ముసాయిదాలో అది 7.24 కోట్లకు తగ్గింది. సెప్టెంబర్ 30న తుది జాబితాను ప్రకటించనున్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి.

# ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్ కేసుల పరిష్కారం

- ఎనిమీ ప్రాపర్టీ ఆస్తులు గుర్తించి చర్యలు
- ఉన్నతాధికారులతో సమీక్షించిన కేంద్రమంత్రి బండి సంజయ్




**న్యూఢిల్లీ, ఆగస్ట్ 12:** నెలాఖరులోపు స్వాతంత్ర్య సమరయోధుల పింఛను కేసులను పరిష్కరిం చాలని అధికారులను కేంద్రమంత్రి బండి సంజయ్ ఆదేశించారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన.. దీనిపై తక్షణమే సర్వే చేయాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయని కేంద్రమంత్రికి అధికారులు తెలిపారు. 600కుపైగా ప్రాపర్టీస్ వేలందశలో ఉన్నాయని వివరించారు. వేలం వేసిన ఆస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.107 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను కేంద్రమంత్రి అభినందించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కార్యాలయంలో పునరావాస విభాగంసీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్ష అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్లు, శత్రు ఆస్తుల ఆర్థికీకరణ, శరణార్థుల పునరావాసలపై అధికారులు కేంద్ర మంత్రికి సమగ్ర నివేదిక అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కేసులను ఈ నెలాఖరులోపు పరిష్కరించాలని బండి సంజయ్ అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 ఎనిమీ ఆస్తులున్నాయని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించారు. 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని తెలిపారు. ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, ఎనిమీ ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఎనిమీ ప్రాపర్టీస్ సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని ఆయన చెప్పుకొచ్చారు.

# చందానగర్‌లో భారీ దోపిడీ

**ఖజానా జ్యువెలర్స్‌పై కాల్పులు**

**బంగారం, వెంటి, నగదు అపహరణ**

**రంగంలోకి దిగిన పోలీసులు.. గాలింపు ముమ్మరం**



**హైదరాబాద్, ఆగస్ట్ 12:** హైదరాబాద్ మహా నగరంలో ఓ జ్యువెలరీ షాపులో కాల్పులు జరిపిన దుండగులు భారీ దోపిడీకి ఒడిగట్టారు. చందానగర్‌లోని ఖజానా జ్యువెలర్స్ షాపులో కొంతమంది దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. ఒక్కసారిగా దుకాణం లోపలికి ప్రవేశించిన దొంగలు తుపాకులతో బెదిరింపులకు దిగారు. అక్కడున్న సిబ్బంది బెదిరించి పెద్దఎత్తున నగలు ఎత్తుకెళ్లారు. వారిని అడ్డుకునేందుకు సిబ్బంది ప్రయత్నించగా.. కాల్పులకు తెగపడ్డారు. షాపు డిప్యూటీ మేనేజర్ కాళ్లపై రెండు రౌండ్ల కాల్పులు జరిపారు దుండగులు. ఈ దాడిలో అతనికి తీవ్రగాయాలు అయ్యాయి. అనంతరం సీసీ కెమెరాలపైనా కాల్పులు జరిపారు. షాపు తెరిచిన 5 నిమిషాల్లోనే భారీ దోపిడీకి పాల్పడి అక్కడ్నుంచి కేటుగాళ్లు ఉడాయించారు. షాపు సిబ్బంది, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అయితే, దోపిడీ అనంతరం దుండగులంతా జహీరాబాద్ వైపు పారిపోయినట్లు- గుర్తించారు. ఈ మేరకు జిల్లా సరిహద్దు పోలీసులను అలర్ట్ చేశారు. కాగా, నిందితులను పట్టుకునేందుకు 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సైబరాబాద్ సీపీ వెల్లడించారు. కెపిహెచ్‌బిలో దోపిడీకి పాల్పడిన ముఠానే ఖజానా జ్యువెలర్స్‌లోనూ కాల్పులు జరిపి దొంగతనం చేసినట్లు- తెలిపారు. 20 తులాల బంగారం, రూ.3లక్షలను ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. కాగా, ఖజానా జ్యువెలర్స్‌లో భారీగానే గోల్డ్ చోరీ అయినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో ఎదురుతిరిగిన సిబ్బందిపై కాల్పులు జరిపారు. ఆరుగురు దుండగులు.. రెండు రౌండ్ల ఫైరింగ్ జరిపారు. తొలుత తుపాకీతో బెదిరించిన దుండగులు.. సిబ్బందిని లాకర్ కీ అడిగారు. వారు కీ ఇవ్వకపోవడంతో డిప్యూటీ- మేనేజర్‌పై కాల్పులు జరిపారు. లోపల బంగారు ఆభరణాలకు సంబంధించిన స్టాల్స్ విరగ్గొట్టి సిబ్బందిపై దాడులకు సైతం పాల్పడ్డారు. నగల దుకాణ సిబ్బంది భయంతో పోలీసులకు కాల్ చేశారు. ఈక్రమంలో అక్కడికి చేరుకున్న పోలీసులను చూసి దుండగులు పారిపోయారు. నిందితుల కోసం పది బృందాలను ఏర్పాటు-చేసి గాలిస్తున్నారు. ఉదయం 10.30 గంటలకు దొంగల ముఠా దుకాణంలో చొరబడిందని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. బంగారు ఆభరణాలు ఉన్న కౌంటర్లను దుండగులు తెరవలేకపోయారని పేర్కొన్నారు. వెండి ఆభరణాలు ఉన్న కౌంటర్లు ధ్వంసం చేసి వెండి వస్తువులు ఎత్తుకెళ్లారని తెలిపారు. వెండి ఎంత ఎత్తుకెళ్లారనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదన్నారు. బుల్లెట్ గాయ-ంమైన డిప్యూటీ- మేనేజర్ పరిస్థితి బాగానే ఉందని వివరించారు.

# తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

- ఉరుములు,మెరుపులతో వానలు
- ప్రజలు అసవరమైతే తప్ప బయటకు రావద్దు : వాతావరణ శాఖ



హైదరాబాద్, ఆగస్ట్ 12: తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, అరెంజ్ అలర్టులు జారీ చేసింది. అయితే మరోసారి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ మేరకు ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని పేర్కొంది. వర్షం పడే సమయంలో చెట్ల కింద కూడా ఉండకూడదని హెచ్చరిస్తుంది. ప్రయాణాలు మానుకోవాలని, లేని పక్షంలో వాయిదా వేసుకోవాలని తెలుపుతుంది. భారీ వర్షాల కారణంగా రోడ్లు, బస్టాండ్, రైల్వే స్టేషన్లు జలమయం అవుతున్నాయి. కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందస్తూ.. చర్యలు చేపడుతుంది. ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ.. అధికారులను ప్రజలతో సమన్వయం అయ్యేలా.. చూస్తుంది. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. జిల్లా ప్రజలు వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని తెలుపుతున్నారు. పొలాల దగ్గరకు వెళ్లాల్సిన రైతుల కూడా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజల దృష్ట్యా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ నెంబర్ 7981975495 కు ఫోన్ చేయాలని అధికారులు వెల్లడించారు. ఇకపోతే ఎగువన కురుస్తున్న వర్షాలతో నాగార్జున సాగర్ జలాశయానికి వరద ప్రవాహం పెరిగింది. దీంతో అధికారులు 16 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టుకు 1,77,173 క్యూసెక్కుల వరద వస్తోంది. స్పిల్‌వే ద్వారా 1,28,768 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రస్తుత నీటి మట్టం 589 అడుగులుగా ఉంది. ఇకపోతే వరంగల్, హనుమకొండ, కాజీపేటలో భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో హనుమకొండ బస్టాండ్, చౌరస్తా, ఇతర లోతట్టు- ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. రహదారులు జలమయమయ్యాయి. ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. రోడ్డుపై భారీగా నీరు నిలవడంతో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. వర్ధన్నపేటలోని ఆకేరువాగు పొంగిపొర్లుతోంది. సంగెం మండలం ఎల్గూరురంగంపేట పెద్దచెరువు, పర్వతగిరి మండలం ఏనుగల్లు ఊరచెరువు మత్తడి పోస్తోంది. ఎల్గూరు స్టేషన్ పరిధిలోని తిమ్మాపురం-ఎల్గూరు రంగంపేట గ్రామాల మధ్య రైల్వే అండర్ పాసు పూర్తిగా నీటితో నిండిపోయింది. దీంతో ఆ గ్రామాల మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామానికి రెండు వైపులా రహదారి దిగ్బంధం కావటంతో ఎల్గూరు రంగంపేట గ్రామం జల దిగ్బంధమైంది. వరదల కారణంగా వర్ధన్నపేట తహశీల్దార్ కార్యాలయం నీట మునిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గ్రామాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఆముదాల పల్లెలో గండివాగు పంట పొలాల మీదుగా ఉధృతంగా ప్రవహిస్తోంది. గొల్లబుద్ధారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణం పూర్తిగా జలమయమై, విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గ్రామంలో ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. గద్దగుంట వాగు పొంగి, భూపాలపల్లి నుంచి రాంపూర్,గొల్లబుద్ధారం మీదుగా గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇదిలావుంటే గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో తెలంగాణలోని పలు ప్రాంతాలు తడిసి ముద్దావుతున్నాయి. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్, హనుమకొండ, మహబూబ్‌నగర్, జనగామ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక రాష్ట్రంలో బుధవారం అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, హనుమకొండ, జనగామ, వరంగల్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, సిద్ధిపేట, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. అందుకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.



# బండికి కేటీఆర్ లీగల్ నోటీసులు

**ఫోన్‌ట్యాపింగ్‌లో నిరాధారణ ఆరోపణలు చేశారంటూ ఫైర్**

**హైదరాబాద్, ఆగస్ట్ 12:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, నిరాధారమైనవని, అవి తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన ఆరోపణలపై కేటీఆర్ ఈ నోటీసులను పంపించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవని కేటీఆర్ తరపు న్యాయవాదులు నోటీసులో తెలిపారు. బండి సంజయ్ తన హోదాను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్లో తన ప్రతిష్టను దిగజార్చుడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలుగా ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. బండి సంజయ్ ఆరోపణలతో తన ప్రతిష్టకు భంగం కలిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు-తో పాటు- ఆ తర్వాత మంత్రిగా తాను అనేక రంగాల్లో అద్భుతమైన సేవలు అందించానని చెప్పుకొచ్చారు. అయితే బండి సంజయ్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలతో తన క్లయింట్ కేటీఆర్ పరువుకి భంగం కలుగుతుందని నోటీసులో న్యాయవాదులు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బండి సంజయ్ చేసిన ఏ వ్యాఖ్యలకు కూడా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని, ఒక పార్లమెంటు- సభ్యుడుగా, కేంద్ర మంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి మరొక శాసనసభ్యుడుపైన అసత్య పూరిత అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటీ-సులో కేటీ-ఆర్ న్యాయవాదులు ప్రస్తావించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని, ఇవి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేశారని నోటీ-సులో వెల్లడించారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ కేటీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కేటీఆర్ అతని కుటుంబ సభ్యులపై భవిష్యత్తులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని నోటీ-సులో కోరారు. నోటీసులు అందిన ఏడు రోజుల్లోగా ఈ డిమాండ్లను పాటించని పక్షంలో, చట్టపరంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆరోపణలతో కలిగిన నష్టానికి బండి సంజయ్ బాధ్యత వహించాల్సి ఉంటుందని నోటీసులో కేటీఆర్ న్యాయవాదులు పేర్కొన్నారు.

# అన్నదమ్ములం సమర్థులమే

**ఖమ్మంకు లేని నిబంధన నల్లగొండకే ఎందుకో!**

**మంత్రి పదవిపై మరోమారు రాజగోపాల్ కస్సుబుస్సు**



**నల్గొండ, ఆగస్ట్ 12:** మంత్రి పదవి విషయంలో తనకుకావాలనే అన్యాయం చేయడంపై మ-రోమారు కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పార్టీనేతల తీరుపై విమర్శలు గుప్పించారు. కేబినేట్‌లో ఇద్దరు అన్నదమ్ములకు పదవులు ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నవారు, పార్టీలో ఇద్దరు ఉన్నారని ముందు తెలియదా అని కూడా ప్రశ్నించారు. మంత్రి పదవి విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మునుగోడు మండలం ఎలగలగూడెంలో రాజ్‌గోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తన నియోజకరవ్గం మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే తనకు అన్యాయం జరిగినట్లేనని వ్యాఖ్యానించారు. తనకు అన్యాయం జరిగితే ఫర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయెుద్దని.. గత ప్రభుత్వానికి చెప్పానని.. ఈ ప్రభుత్వానికి కూడా చెబుతున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ తనకు మంత్రి పదవి ఇస్తానని మాట ఇచ్చింది, మంత్రి పదవి ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ.. అప్పటివరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా ఆపొద్దని కోరారు. తనకు మంత్రి పదవి ఇస్తామన్నమాట ఆలస్య మైందని.. సమీకరణాలు కుదరటం లేదని ఇప్పుడు ఎందుకు అంటున్నారని ప్రశ్నించారు. తనను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకునే సమయంలో మంత్రి పదవి ఇస్తాననే తీసుకున్నారని గుర్తుచేశారు. అప్పుడు తాము ఇద్దరం అన్నదమ్ములం కాంగ్రెస్‌లోనే ఉన్నామని తెలియదా అని నిలదీశారు. తొమ్మిది మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారు కదా అని ప్రశ్నించారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండటం తప్పా అని నిలదీశారు. ఇద్దరం అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమేనని, ఇద్దరం గట్టి వాళ్లమేనని.. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటని ప్రశ్నల వర్షం కురిపించారు. మంత్రి పదవి ఇవ్వడానికి ఆలస్యమైనా సరే తాను ఓపిక పడుతానని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# అనిశెట్టి రజిత మృతికి కేసీఆర్ సంతాపం



**హైదరాబాద్,ఆగస్ట్ 12:** ప్రముఖ కవయ-ంత్రి, అభ్యుదయ స్త్రీవాద రచయిత్రి, తెలంగాణ సాహితీవేత్త అనిశెట్టి రజిత మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రక టించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొని, పీడిత వర్గాల పట్ల సామాజిక బాధ్య తతో కూడిన సాహిత్యాన్ని అందించిన వరంగల్ బిడ్డ అనిశెట్టి రజిత మరణం తెలంగాణకు తీరని లోటన్నారు. తెలంగాణ గొప్ప ప్రజాస్వామిక సాహితీవేత్తను కోల్పోయింద న్నారు. వారి అకాల మరణంతో శోకత ప్తులైన బంధు మిత్రులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సంపాదకీయం




# పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ఓ గుంటనక్క!

పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ మరోమారు ప్రేలారు. మొన్నటి ఆపరేషన్ సింధూర్‌తో బుద్ధి రానట్టుగా ఉంది. భారత్ చేసిన తప్పు ఏంటంటే పక్కలో బల్లెంలా ఉన్న పాక్‌ను నమ్మడమే. కాల్పుల విరమణను నోటిమాటగా నమ్మి విరమించుకోవడం తప్పు. ఇకపోతే భారతదేశ విభజనతో పాకిస్థాన్ ఏర్పడిందన్న కనీస జ్ఞానం లేని పాలకులు ఇప్పుడు భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. అమెరికా దగ్గరకు తీసే కొద్దీ పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ రేచ్చిపోయి మాట్లాడుతున్నారు. అమెరికాను ఉగ్రవాదులు వెంటాడి ట్విన్ టవర్స్‌ను కూల్చి విషయం మర్చి పోయిన ట్రంప్ భారత్‌ను వ్యతిరేకించే క్రమంలో పాక్‌ను మళ్లీ చేరదీస్తున్నాడు. పాక్ పన్నాగాలు తెలిసీ మనం మొన్నటి ఆపరేషన్ సిందూర్ సమయంలో అనవసరంగా తొందర పడ్డామా అన్నది ఆలోచించాలి. మునీర్ లాంటి గుంటనక్కలను ఇంకా నమ్మకుండా జాగ్రత్త పడాలి. ఇకపోతే స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోబోతున్న తరుణంలో భారత చరిత్ర గురించి ప్రజలు తెలుసుకోవాలి. బ్రిటిష్ వారు పోతూపోతూ దేశాన్ని మతప్రాతిపదకన విభజించే చిచ్చు పెట్టారు. ఇందుకు గాంధీ, నెహ్రూ,జిన్నాల పాత్రను కాదనలేం. ఒక్కటిగా ఉన్న భారతావనిని ముక్కలు చేద్దామ్న ప్రతిపాదనను ఆనాడు గాంధీ,నెహ్రూలు పట్టించుకోలేకపోయారు. బ్రిటిష్ వారు పాలించడం వల్ల కలిగిన నష్టం కంటే విభజించడం వల్ల కలిగిన నష్టం పూడ్చుకోలేకుండా పోయింది. పాక్ ఇప్పుడు పక్కలో బల్లెంలా ఉగ్రవాదంతో భారత్‌తో చెలగాటమాడుతోంది. విభజనను ఆపడానికి నాటి నాయకులకు శక్తి లేకుండా ..స్వాతంత్ర్యంతో ముడిపెట్టి చేతులు కట్టేశారు. ఓ రకంగా ఈ నష్టం భూమ్యా కాశాలు ఉన్నంత వరకు తీరవనే చెప్పాలి. మతతత్వం సమాజాన్ని కార్చిచ్చులా భస్మీపటలం చేస్తుందని ఆనాటి విభజన రుజువు చేసింది. నేటికీ అది రావణకాష్టంలా రగులుతనే ఉంది. అందుకు ఇటీవలి పహల్గమ్ వరకు ఎన్నో రక్తపాతాలను చూఊశాం. విద్వేషం, విధ్వంసాలతో కూడా విభజన సాగింది. భరత మాత నుదిటిపై నేటికీ ఆ రక్తపు చారికలు ఇంకా వరదలా కొనసాగుతూనే ఉన్నాయి. అలాంటి మహా భయంకరమైన విధ్వంసం, విషాదం మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు చోటు చేసుకొంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంబరం కంటే దేశ విభజన కారణంగా జరిగిన రక్తతర్పణమే భయంకర విషాదంగా మారింది. స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకోబోతున్న వేళ దేశం మరోమారు నాటి విభజన రక్తపాతాన్ని గుర్తు చేసుకోవాలి. మతతత్వం మనుషులను ఎంత భయంకరంగా విభజిస్తుందో అన్నది మ-రువలేని గాయంగా మిగిలింది. ఈ దేశంలో ఇతర మతాలను అణచివేసి హిందూరాజ్యం స్థాపించాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని జిన్నా రెచ్చగొట్టుడు ప్రసంగాలు మొదలెట్టాడు. గాంధీ మీద తీవ్ర విమర్శలు చేశాడు. దీంతో సొంత గడ్డ మీద హిందువులంతా బానిసలయ్యారు. విభజిత పాక్ భూభాగం నుంచి గుట్టలుగా శవాలు ఢిల్లీకి వచ్చాయి. అక్కడి హిందువులను ఊచకోత కోశారు. ఊచకోతలు తప్పించుకుని మిగిలిపోయిన వారు పాక్‌లో బలవంతంగా ముస్లింలుగా మారాల్సి వచ్చింది. ఇది మన స్వాతంత్ర్య చరిత్రలో మిగిలిన విషాదం. భారత జతీయోద్యమంలో లక్షలాది హిందూ ముస్లిం ప్రజలు భుజం భుజం కలుపుకొని కదన రంగంలో పోరాడితే.. జిన్నా విద్వేషాగ్నిని రగిలించే ప్రయత్నాలకు బ్రిటిషర్లు ఆజ్యం పోశారు. మతాలకతీతంగా అనేకమంది నాయకులు స్వరాజ్యం కోసం పోరాడుతుండగానే ముస్లిం లీగ్ చాపకింద నీరులాగ మతతత్వాన్ని విస్తరింపచేసింది. 1947 నాటికి అది పతాక స్థాయికి చేరింది. మరోపక్క కాంగ్రెస్‌లో అధికారం కోసం జరిగిన ముఠా తగాదాలు కూడా దీనిని చిన్నదిగా చేశాయి. తూర్పు బెంగాల్లో మైనార్టీలుగా ఉన్న హిందువుల మీద దాడులు జరిగాయి. ఒకదానికి ఒకటి ప్రతీకారంగా మతతత్వవాదులు ప్రజలను రెచ్చ గొట్టారు. హిందూ - ముస్లిం విబేధాలు దారుణ మారణ కాండకు దారి తీసినా పెద్దా పట్టించుకోలేదు. ఇండియా వైస్రాయి మౌంట్ బాటన్ ... ఏప్రిల్‌లో రాజకీయ పక్షాలతో చర్చలు జరిపాడు. తరువాత 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి దేశ విభజన, స్వాతంత్ర్య ప్రకటన చేశాడు. ముస్లింలీగ్ ప్రేరేపించిన మతతత్వం విజృంభించి, దేశం రెండుగా విడిపోయింది. ఇలా స్వాతంత్ర్య ఉత్సాహం ఉవ్వెత్తున లేవాల్సిన 1947 ఆగస్టు 15.. మతకలహాల నీడతో అంధకారమై పోయింది. మత ప్రతిపాదికన ప్రజలు తమ తమ ఇళ్లను, ఆస్తులను వదిలి వెళ్లిపోవాల్సి వచ్చింది. అదే సందర్భంలో పిచ్చెక్కిన మతోన్మాదం దాడులకు, దౌర్జన్యాలకు బరి తెగించింది. హత్యలూ, అత్యాచారాలూ, అత్యంత అమానవీయ సంఘటన లూ చోటు చేసుకున్నాయి. రైళ్లు రక్తసిక్త మృతదేహాలతో, అగమ్యగోచర విషాద వదనాలతో ప్రయాణించాయి. వేలాది మంది ప్రజలు తమ ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తమదైన నేలను వదిలి, తమది కాని గడ్డ మీదికి కేవలం మతం ప్రతిపాదికన కాందిశీకులుగా తరలిపోవాల్సి వచ్చింది. మధ్యలోనే ఎంతో మంది తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు. మహిళలను ఎవరెవరో బలవంతంగా లాక్కెళ్లిపోయి, అత్యాచారాలకు పాల్పడ్డారు. వేలాదిమంది బాలబాలికలు తమ తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి, అనాథలై పోయారు. ప్రజలకు అవసరమూ, ఆమోదమూ లేని దేశ విభజన సృష్టించిన ఇలాంటి విషాద, విచారకర దృశ్యాలెన్నో ఇప్పటికీ కళ్లముందు కదలాడుతున్నాయి. ఇవన్నీ తెలుసుకోవాలి. దాదాపు 2 శతాబ్దాలు ఏండ్లు భారత్‌ను ఏలిన ఆంగ్లేయులు వెళ్లిపోతూ భారత ఉపఖండంలో పెట్టిన విభజన చిచ్చు నేటికీ దాయాది దేశాల మధ్య రగులుతూనే ఉన్నది. దేశ విభజనతో సుమారు 1.5 కోట్ల మంది పౌరులు నిరాశ్రయులయ్యారు. దాదాపు పది లక్షల మందిని బలితీసుకున్న విభజన గీత నేటికీ రక్తమోడుతూనే ఉన్నది. భారతదేశం నుంచి 60 లక్షల మంది పాకిస్థాన్‌కు తరలిపోతే.. పాకిస్థాన్ నుంచి 40 లక్షల మందికి పైగా భారతదేశానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణల్లో రెండు లక్షల నుంచి 20 లక్షల మంది వరకు మరణించారని చరిత్ర చెబుతోంది. చట్టాన్ని అమలు చేసే వారు లేక మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరిగాయి. విభజిత పాక్, బంగ్లాలో ఇంకా ఛాందసవాద మతోన్మాదుల విజృంభణ కారణంగా అక్కడి మైనార్టీ హిందువులు విధిలేక మతం మారడమో, హత్యలకు గురికావడమో జరుగు తూనే ఉంది. చరిత్ర తెలియని మునీర్ లాంటి మూర్ఖులు భారత్ గురించి ప్రేలుతుంటే చూస్తూ ఊరుకోవడం సరికాదు. సరైన సమయంలో గట్టిగా బుద్ధి చెప్పాల్సిందే.

# మోడీతో పాక్‌కు తీవ్ర నష్టం

- భారత్‌పై యుద్ధం మినహా మరోదారి లేదు
- పాక్ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ప్రేలాపన





**లాహోర్,ఆగస్ట్12:** నరేంద్ర మోదీ సారథ్యంలోని భారత ప్రభుత్వ చర్యలు పాక్‌కు చాలా నష్టం కలిగించాయి. ఈ చర్యలకు మనమంతా ఐకమత్యంగా ఎదురొడ్డి నిలవాలని పాకిస్థాన్‌కు చెందిన మాజీమంత్రి బిలావల్ భుట్టో అన్నారు. అధికారంలో లేకపోవడంతో ఖాళీగా ఉన్న ఆయన తన పార్టీని అధికారంలోకి తీసుకునిరావాలంటే భారత్ వ్యతిరేక వైఖరితో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్లుగా ఉంది. గతంలో మోడీపైనా విపరీత వ్యాఖ్యలు చేసిన భిలావల్ తాజాగా సింధు జలాల ఒప్పందం నిలుపుదల ఇలాగే కొనసాగితే భారత్‌పై యుద్ధం మినహా పాక్‌కు మరో ప్రత్యామ్నాయం ఉండకపోవచ్చని వార్నింగ్ ఇచ్చారు. పాక్ ప్రజలు యుద్ధానికి సమర్థులంటూ రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. 'మేము యుద్ధం ప్రారంభించ లేదు. కానీ, ఆపరేషన్ సిందూర్ లాంటి దాడులు మళ్లీ చేస్తే పాక్‌లోని అన్ని ప్రావిన్స్‌ల (రాష్ట్రాలు) ప్రజలు మీతో (భారత్) పోరాడేందుకు సిద్ధమే. ఈ యుద్ధంలో భారత్‌కు ఓటమి తప్పదు' అని అన్నారు. పహల్గాం ఉగ్ర దాడి తరువాత భారత్ పాక్‌పై ఆపరేషన్ సిందూర్‌ను ప్రయోగించిన విషయం తెలిసిందే. పాక్‌కు గట్టి బుద్ధి చెప్పేందుకు సింధు నది జలాల ఒప్పందం అమలును కూడా నిలిపివేసింది. దీంతో, పాక్‌లో నదీ జలాల కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో తప్పును సరిదిద్దుకోవాల్సిన పాక్ నేతలు తమ దేశ ప్రజల్లో భారత్‌పై అకారణ ద్వేషం రగిలించి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే పాక్ ఆర్మీ చీఫ్ మునీర్.. అణుబాంబు ప్రయోగిస్తామంటూ ఉన్మాదంతో ఊగిపోయారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు- సగం ప్రపంచం అంతమైపోతుందని హెచ్చరించారు. సింధు జలాలను అడ్డుకునేందుకు భారత్ చేపట్టే నిర్మాణాలను కూడా కూల్చేస్తామని అన్నారు. నిర్మాణాలు పూర్తయ్యే వరకూ వేచి చూసి ఆపై ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. సింధు జలాలు భారతీయ కుటుంబ ఆస్తి కాదని కామెంట్ చేశారు. ఈ నదీ జలాల ఒప్పందం నిలుపుదలతో 250 మిలియన్‌ల మంది పాకిస్థానీలకు ఆహార కొరత ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. మునీర్ వ్యాఖ్యలకు భారత్ గట్టిగా బదులిచ్చింది. ఈ బాధ్యతారహిత వ్యాఖ్యలను ప్రపంచం అర్థం చేసుకుందని కామెంట్ చేసింది. పాక్‌లో అణ్వాయుధాలకు భద్రత లేదని, అక్కడి మిలిటరీ టెర్రరిస్టులతో కుమ్మక్కయ్యిందని ఈ వ్యాఖ్యలు మరోసారి స్పష్టం చేశాయని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. తాజాఆ బిలావల్ భుట్టో వ్యాఖ్యలుకూడా ప్రజలను రెచ్చగొట్టేందుకే అని అర్థం చేసుకోవచ్చు.

# కుక్కలను పూర్తిగా నిర్మూలించడం సరికాదు

### వాటికి షెల్టర్లు ఏర్పాటుచేసి, స్టెర్లైజేషన్ చేయాలి

### రాహుల్ గాంధీ అభిప్రాయం

### సుప్రీం ఆదేశాలు పునః పరిశీలించాలన్న అడవి శేష్






**న్యూఢిల్లీ, ఆగస్ట్ 12:** దిల్లీ, ఎన్సీఆర్‌లలో వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భిన్నంగా స్పందించారు. రోజురోజుకు మనం సైన్స్, మానవత్వం లేని ప్రాచీన యుగంలోకి వెళ్లిపోతున్నట్లుగా ఉందన్నారు. మూగజీవాలైన కుక్కలు సమాజంలో పెద్ద సమస్య కాదని.. వాటిని పూర్తిగా నిర్మూలించడం సరైన చర్య కాదని అన్నారు. కుక్కల నుంచి ప్రజలకు భద్రత కల్పించాలనుకుంటే వాటికి స్థానికంగా షెల్టర్ల ఏర్పాటు, స్టెరిలైజేషన్, టీకాలు వేయడం వంటి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వీధి కుక్కల అంశంలో 'సుప్రీం' ఇచ్చిన ఆదేశాలను పునఃపరిశీలించాలని అభ్యర్థిస్తూ సినీ నటుడు అడివి శేష్ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌కు లేఖ రాశారు. ఈ విషయంలో దిల్లీ సీఎం రేఖా గుప్తాకు కూడా లేఖ రాసినట్లు- ఆయన వెల్లడించారు. తీర్పుపై ఇప్పటికే పలు జంతు హక్కుల సంస్థలు ఆక్షేపణ తెలిపాయి. కేంద్ర మాజీమంత్రి, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ సైతం ఈ విషయాన్ని లేవనెత్తారు. ఈ తీర్పు ఆచరణ సాధ్యం కాదన్నారు. దిల్లీలో 3 లక్షల వీధి కుక్కలున్నాయి. వీటికోసం 3 వేల షెల్టర్లు కావాలి. వీటి ఏర్పాటుకు రూ.15 వేల కోట్లు ఖర్చు చేసే పరిస్థితిలో దిల్లీ ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. దిల్లీ వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. కుక్కలను దూరంగా ఉన్న షెల్టర్లకు తరలించాలని సోమవారం సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని, తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆదేశాలు జారీ చేశామని ధర్మాసనం పేర్కొంది. వీలైనంత త్వరగా దిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించింది.

# జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు

### అభిశంవసన తీర్మానం స్వీకరించిన స్పీకర్

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 12:** ఇంట్లో నోట్ల కట్టలు లభించిన ఘటనలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. ఆయన అభిశంసన కోసం లోక్‌సభ సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్పీకర్ ఓం బిర్లా స్వీకరించారు. ఈ ఉదంతంపై విచారణ కోసం ముగ్గురు సభ్యులతో కూడిన ఓ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ ప్యానెల్‌లో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు జస్టిస్ ఎమ్ఎమ్ శ్రీవాత్సవ, సీనియర్ న్యాయవాది బీవీ ఆచార్యులు సభ్యులుగా ఉన్నారు. అభిశంసన తీర్మానంపై ప్రతిపక్ష, పాలక పక్షానికి చెందిన 146 మంది సంతకం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ అభిశంసన పక్రియ ప్రారంభం కావాల్సిందేనని అన్నారు. అవినీతికి పార్లమెంటు పూర్తిగా వ్యతిరేకమని చెప్పారు. ప్రజలకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని అన్నారు. ఇక స్పీకర్ ఏర్పాటు- చేసిన కమిటీ ఈ ఉదంతానికి సంబంధించిన సాక్షులు ప్రశ్నించి, ఆధారాలను పరిశీలిస్తుంది. విచారణ అనంతరం, తుది నివేదికను స్పీకర్‌కు సమర్పిస్తుంది. అనంతరం నివేదికను సభ ముందు ఉంచుతారు. ఈ ఉదంతంలో న్యాయమూర్తి దోషిగా తేలిన పక్షంలో ఆయన అభిశంసన తీర్మానంపై ఓటింగ్ జరుగుతుంది. రాజ్యసభలో కూడా ఇదే పక్రియను అమలు చేస్తారు. ఉభయ సభలు ఆమోదించిన తీర్మానానికి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిస్తారు. దిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ఆవరణలో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. మంటలను ఆర్పేందుకు వచ్చిన సిబ్బంది వాటిని గుర్తించారు. ఈ ఘటనపై అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా.. అంతర్గత విచారణ కోసం ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులతో ఒక కమిటీ-ని వేశారు. ఆ కమిటీ నోట్ల కట్టలు దొరికింది వాస్తవమేనని తేల్చింది. ఆ నివేదికను జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. అక్కడ ఆయనకు చుక్కెదురైంది.







# 2.17 లక్షల ఫేక్ కరెన్సీ స్వాధీనం

### ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 12:** గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 2.17 లక్షల ఫేక్ కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నామని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా తాజాగా వెల్లడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ సారి వీటి సంఖ్య కొద్దిగా తగ్గిందని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు. మంత్రి ప్రకటన ప్రకారం, 1,17,722 నకిలీ రూ.500 నోట్లు-, 51,069 నకిలీ100 నోట్లు-, 32,660 ఫేక్ 200 నోట్లను కేంద్రం స్వాధీనం చేసుకుంది. ఇతర డినామినేషన్‌ల ఫేక్ కరెన్సీ నోట్లు- కూడా లభించాయి. ఈ మేరకు మంత్రి లోక్ సభలో లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. ప్రభుత్వం, ఆర్‌బీఐతో కలిసి, నోట్ల భద్రతా ఫీచర్లను తరచుగా సమీక్షిస్తుంటుందని కేంద్ర మంత్రి పంకజ్ పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో నోట్లకు కొత్త భద్రతా ఫీచర్లు జోడిస్తామని తెలిపారు. ఆర్‌బీఐ యాక్ట్ సెక్షన్ 25 ప్రకారం ఈ చర్యలు తీసుకుంటామని వివరించారు. నకిలీ నోట్లకు అడ్డుకట్ట వేసేందుకు ఇది నిరంతరంగా జరిగే పక్రియ అని కూడా వెల్లడించారు. ఇక లోక్ సభ సభ్యులు అడిగిన మరో ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ దేశంలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల స్థిర ఆస్తులు గత మూడు సంవత్సరాలుగా పెరుగుతున్నాయని అన్నారు. ఫిక్సడ్ అసెట్స్ పెరిగాయని తెలిపారు. ఇక బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు 2021-22 ఆర్థిక సంవత్సరంలో 401 ప్రాజెక్టులను ఆమోదించగా, 2023-24 నాటికి ఈ సంఖ్య 944కి పెరిగిందని మంత్రి అన్నారు. మొత్తం ప్రాజెక్ట్‌ల వ్యయం ...1.4 లక్షల కోట్ల నుండి ...3.9 లక్షల కోట్లకు పెరిగిందని తెలిపారు. ప్రైవేట్ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కేంద్రం పలు చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా మూలధన వ్యయం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక రంగ సంస్కరణలు, వ్యాపార నిర్వహణ సులభతరం చేయడంపై దృష్టి సారించామని పేర్కొన్నారు.

# ఉపాధ్యాయుల గైర్హాజరు కావడం పట్ల ఆగ్రహం

- ఉపాధ్యాయుల గైర్హాజరు కావడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు.



భూపాల పల్లి ఆగస్టు12( సమయం న్యూస్).: మంగళవారం భూపాలపల్లి మున్సిపాల్టీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గిరిజన అశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని రోగుల హాజరు పట్టిక, ల్యాబ్, ఫార్మసీలను పరిశీలించి జరుగుతున్న వైద్య సేవలపై వైద్యులతో మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అవసరమైన వ్యాక్సిన్లు, ఇతర మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు.అనంతరం ప్రక్కనే ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులు గైర్హాజరు కావడం, పొంతన లేని సమాధానాలు చెప్పడంపై అసహనం వ్యక్తం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు కారణం లేకుండా గైర్హాజరు కావడం, కంప్యూటర్, సైన్స్ ల్యాబ్ లకు తాళాలు వేసి ఉండడం గమనించిన జిల్లా కలెక్టర్ మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారి యొక్క లక్ష్యాల గురించి అడిగి తెలుసుకుని బాగా చదవాలని సూచించారు. విద్యార్ధి లక్ష్య సాధనకు 10వ తరగతి మొదటి మెట్టు అని ప్రతి విద్యార్థి బాగా చదవాలని, మంచి మార్కులు సాధించాలని సూచించారు.వంటగదిని పరిశీలించి భోజనం ఏవిధంగా ఉందో పరిశీలించారు. స్టోర్ రూమ్ లో సానులు భద్రపరచడానికి అవసరమైన ర్యాక్ లు అందిస్తామని తెలిపారు.పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వార్డెన్ ను ఆదేశించారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఎంహెచ్ఓ శ్రీదేవి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిఓ నాగరాజు,ఆర్.ఐ రామస్వామి, హాస్టల్ వార్డెన్ సమ్మయ్య, డాక్టర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతలేని కల్తీ విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు,

- వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి,
- జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



కేశముద్రం ఆగస్టు12( సమయం న్యూస్).:నాణ్యతలేని కల్తీ విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో,మంగళవారం జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో జిల్లాలోని కేసముద్రం మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు,రైతులకు నాణ్యత లేని కల్తీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, మండల కేంద్రంలోని ఓలం బస్వరాజం ఎరువుల షాపులో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, ఎరువుల స్టాక్ వివరాల రిజిస్టర్ ను, ఆన్లైన్ ద్వారా కేటాయించిన స్టాక్ వివరాలు, ఎరువుల తేదీ తదితర అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు,ప్రస్తుత సీజన్కు అనుగుణంగా రైతులకు ఎరువులు విత్తనాలు అందించాలని కృత్రిమ కొరత సృష్టించకూడదని ఆయన సంబంధిత డీలర్లు ఆదేశించారు,

ఆన్లైన్ ద్వారా మాత్రమే రైతుల వివరాలు సేకరించి ఎరువులను విత్తనాలను విక్రయించాలన్ని విక్రయించిన ఎరువులకు సంబంధించి కచ్చితంగా బిల్లులు ఇవ్వాలని ఆయన సూచించారు, షాపు ముందు ఎరువుల స్టాక్ వివరాల బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు,

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రస్తుతం వానకాలం సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని క్షేత్రస్థాయిలో సంబంధిత వైద్య సిబ్బంది ఆరోగ్య సేవలు అందించాలని, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయం తో కలిసి పని చేయాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్రంలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రజలకు సీజనల్ అనుగుణంగా అందించే వైద్య కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు,కేసముద్రం మున్సిపల్ పరిధిలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, డంపింగ్ యార్డ్, అంతర్గత పనులు పూర్తి చేయాలని సూచించారు,పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహాయం తీసుకుని ముందుకు సాగాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు,

ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలి

## క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి...

## విద్యార్థినులకు తెలియజేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.



**రఘునాథ్ పల్లి ఆగస్టు12( సమయం న్యూస్). :** మంగళవారం కలెక్టర్ రఘునాధపల్లి మండలం ఖిలాషాపూర్ లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని నిర్వహణ తీరును పరిశీలించేందుకు మండల అధికారులతో కలిసి సందర్శించారు.ముందుగా స్టోర్ రూమ్ ను సందర్శించి నిల్వ చేసిన కోడి గ్రుడ్లను, కందిపప్పు వంటి సామగ్రి తో పాటు, కూరగాయలు ను పరిశీలించారు. వంట గదిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం తరగతి గదిని సందర్శించివిద్యార్థులతో మాట్లాడారు. ప్రతిరోజు ఎన్నింటికి నిద్ర నుండి లేస్తున్నారు. స్పోర్ట్స్ పీరియడ్ ఎప్పుడు అని ప్రశ్నలు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రతి రోజు సాయంత్రం 4.30 గంటల నుండి 6.30 గంటల వరకు ఖో..ఖో.., కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడల్లో పాల్గొంటున్నామన్నారు.విద్యతో పాటు క్రీడల్లో పాల్గొనడం మానసిక ఉల్లాసం కలుగుతుందని,తద్వారా ఆలోచన శక్తి పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు.భోజన వసతిని అడిగి తెలుసుకున్నారు. ఫుడ్ కమిటీ పర్యవేక్షిస్తున్నారా, బియ్యం బాగున్నాయా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, ప్రశ్నలు వేయగా భోజనం బాగుంటున్నదని, స్వచ్ఛమైన త్రాగునీరు ఫిల్టర్ ద్వారా అందుతున్నదని చెప్పడంతో, చేతులు పరిశుభ్రంగా కడుక్కొని భోజనం చేయాలని కలెక్టర్ తెలియజెప్పారు. కలెక్టర్ వెంట రఘునాధపల్లి తహసీల్దార్ ఫణికిశోర్, కె.జి.బి.వి. స్పెషల్ ఆఫీసర్ , ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

# గ్రేటర్ వరంగల్ లో జలమయ మైన లోతట్టు ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ కమిషనర్ పర్యటన.





**వరంగల్ ఆగస్టు12( సమయం న్యూస్).:**సోమవారం రాత్రి కురిసిన జారీ వర్షానికి వరంగల్ జిల్లా జిడబ్ల్యూ ఎంసీ పరిధిలోని జలమయమైన లోతట్టు ప్రాంతాలైన సాయి గణేష్ కాలనీ, లెనిన్ నగర్, అగర్తల చెరువు ప్రాంతం, మైసయ్య నగర్, ఎస్ ఆర్ నగర్, గిరి ప్రసాద్ కాలనీ,వివేకానంద కాలనీ, మధురానగర్, పద్మానగర్, డి కె నగర్ తదితర ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి క్షేత్ర స్థాయి లో పర్యటించి ప్రజలు అధైర్య పడవద్దని భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతికూల పరిస్థితుల నేపద్యం లో ఆయా ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని, ఆహారం తో పాటు మెడిసిన్స్ సౌకర్యాలు కల్పించడం జరిగిందని స్థానికులకు సూచించారు.

కలెక్టర్ వెంట ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డి ఎఫ్ ఓ శ్రీధర్ రెడ్డి, ఆర్డి ఓ సత్యపాల్ రెడ్డి సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఏం హెచ్ ఓ డా.రాజేష్, బల్దియా డిఎఫ్ ఓ శంకర్ లింగం, ఎస్ ఎఫ్ ఓ రాజేశ్వర్ రావు, ఈ ఈ సంతోష్ బాబు తహసీల్దార్ లు మహమ్మద్ ఇక్బాల్ నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల కు ముఖ్య గమనిక

**సూర్యాపేట ఆగస్టు 12( సమయం న్యూస్). :** జిల్లా ఖజానా అధికారి కార్యాలయం (డి.టి.ఓ.) సూర్యాపేట మరియు సూర్యాపేట జిల్లా పరిధి లోని ఉప ఖజానా అధికారి కార్యాలయాలు కోదాడ, హుజూర్నగర్ మరియు తుంగతుర్తి (యస్.టి. ఓ) పరిది లలోని 75 సం. లు దాటిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల ఫిజికల్ వెరిఫికేషన్(వ్యక్తిగత తనికి) చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఖజానా అధికారి కార్యాలయం (డి.టి.ఓ.) సూర్యాపేట మరియు సూర్యాపేట జిల్లా పరిధిలోని ఉప ఖజానా అధికారి కార్యాలయాలు కోదాడ, హుజూర్నగర్ మరియు తుంగతుర్తి (యస్.టి.ఓ.) కార్యాలయాలకు 75 సం. నిండిన పెన్షనర్లు ఆధార్,పాన్, పి.పి.ఓ. ఐ.డి. జిరాక్స్ లు మరియు ఒక్క పాస్ పోర్ట్ సైజు ఫోటో లతో విధిగా హాజరవలసిందిగా జిల్లా ఖజానాధికారి ఎస్. రవి కుమార్ తెలిపారు. లేని యెడల ఈ నెల పెన్షన్ నిలుపుదల చేయవచ్చునని తెలియజేసినారు. కనుక సంబందిత ప్రభుత్వ పెన్షనర్లు పై విషయాన్ని గమనించి సంబందిత ట్రెజరీ కార్యాలయాలకు వెళ్లి వీలైనంత త్వరగా స్పందించి హాజరు కావాలసినదిగా కోరనైనది.

# అటవీ సంరక్షణలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాల పల్లి ఆగస్టు12( సమయం న్యూస్).: సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన అటవీ సంరక్షణ చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, అటవీ, పోలీసు, ఆర్ అండ్ బి, పర్యాటక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అటవీ సంపద, వన్యప్రాణి సంరక్షణ, అక్రమ ఆక్రమణల నివారణ, ఎకో టూరిజం అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై పటిష్ట పర్యవేక్షణ చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు అడవులు పునరుద్ధరణ కార్యక్రమాలు, వన్యప్రాణి సంరక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వన్యప్రాణులు, అటవీ ప్రాంతాలు మన భవిష్యత్ సంపద అని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఏఎస్పి నవీన్ కుమార్, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, పర్యాటక శాఖ అధికారి రఘు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన వరంగల్ పోలీస్ కమిషనర్



**హనుమకొండ ఆగస్టు 12( సమయం న్యూస్). :** నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్బంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో వున్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని. అత్యాధునిక పరికరాల తో రూపోందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని వరంగల్ కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎక్కైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వ్రేలిముద్రలతో ఇతర సాక్ష్యాదారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన అధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని. వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.అదనపు డిసిపిలు రవి ,సురేష్‌కుమార్, రిజినల్ ఎఫ్.ఎస్.ఎల్ జాయింట్ డైరక్టర్ నీరజ, ఫింగర్ ప్రింట్ విభాగం ఇన్స్‌స్పెక్టర్లు రాజ్‌కుమార్,శ్రీధర్, ఆర్.ఐలు శ్రీధర్,స్పర్జన్‌రాజ్, శ్రీనివాస్,చంద్రశేఖర్, ఫింగర్ ప్రింట్ ఎస్.ఐ కిరణ్‌తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ఆగస్టు-12( సమయం న్యూస్).:**జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.

సిసి రోడ్లు, ఆసుపత్రి మరమ్మత్తులు, సబ్ సెంటర్ల నిర్మాణం పనులు పురోగతి వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ తరపున మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా పూర్తిచేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, సిపిఓ రవీందర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా కట్టు దిట్టంగా హాజరు నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, ఆగస్టు 12: ( సమయం న్యూస్ ) :** ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు నమోదు కట్టుదిట్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోద పై విద్యా శాఖ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులకు సెలవు మంజూరు సమయంలో పాఠాలకు ఇబ్బందులు రాకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల, చదివే విద్యార్థుల పూర్తి వివరాలు ఎఫ్.ఆర్.ఎస్. లో 3 రోజులలో ఎన్ రోల్ చేయాలని అన్నారు. విద్యా శాఖలో ఉపాధ్యాయులకు జారీ చేసిన డిప్యూటేషన్ పై రివ్యూ నిర్వహించాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో 1600 ప్రభుత్వ పాఠశాలల్లో 65 వేలకు పైగా విద్యార్థులు చదువుతుంటే, వీటిలో 237 పాఠశాలల్లో 56 వేల 300 మంది విద్యార్థులు ఉన్నారని, ఈ 237 పాఠశాలల్లో ఎక్కడా టీచర్ కొరత రాకుండా చూడాలని, మంజూరైన పోస్ట్ లను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని కలెక్టర్ మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మండలంలో ఉన్న హెడ్ మాస్టర్ లకు ఎఫ్.ఆర్.ఎస్. లో ఉన్న సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు విద్యార్థులు గైర్హాజరయితే రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు. టీచర్లు, విద్యార్థుల హాజరు అంశం అత్యంత ప్రాధాన్యతగా పరిగణించడం జరుగుతుందని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఎఫ్.ఆర్.ఎస్. 77 శాతం ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ క్రింద పని చేస్తున్న కాంట్రాక్టు సిబ్బంది పని తీరు మెరుగు పర్చుకోవాలని అన్నారు. 3 నెలల సమయంలో పని తీరు రివ్యూ చేయడం జరుగుతుందని, మంచి ఫలితాలు రాని పక్షంలో చర్యలు తీసుకుంటామని అన్నారు. యూ.డి.ఐ. ఎస్.సి. పోర్టల్ లో పాఠశాల సంబంధించి వివరాలను 15 రోజుల్లో అప్ డేట్ చేయాలని, ఎం.ఐ.ఎస్ ఆపరేటర్లు, హెడ్ మాస్టర్ లతో సమన్వయం చేసుకుంటూ వివరాలను నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆగస్టు చివరి నాటికి అపార్ నెంబర్ జనరేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే మెరిట్ విద్యార్థులను పీఎంశ్రీ ఫీల్డ్ విజిట్ క్రింద స్పెస్ స్టేషన్ తీసుకొని వెళ్ళెందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. పాఠశాలల్లో ఒక రోజు బ్యాగ్ లెస్ డే గా పెట్టాలని, ఆ రోజు పిల్లలతో గ్రూప్ డిస్కషన్, డిబేట్, క్రీడలు మొదలైన వివిధ కార్యక్రమాల అమలు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి నాగ పద్మజ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శిశు మరణాలను అరికట్టడం అందరి బాధ్యత

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం , ఆగస్ట్ 12 : ( సమయం న్యూస్ )**

జిల్లా పరిధిలో శిశు మరణాలను పూర్తిగా నివారించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళ వారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ట్రైనీ కలెక్టర్ శ్రీ సౌరభ్ శర్మ తో కలిసి శిశు మరణాల పర్యవేక్షణ , ప్రతిస్పందన కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి కఠినంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి ప్రసవం వరకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు సమయానికి చేయించుకునేలా గ్రామస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు , తరచుగా గర్భిణీల ఇళ్లను సందర్శించాలి. రక్తహీనత నివారణకు పౌష్టికాహారం, అవసరమైన మందులు అందేలా చూడాలి. అంగన్వాడి సిబ్బంది పౌష్టికాహారంపై మార్గదర్శకాలు ఇవ్వడంతో పాటు గర్భిణీల రిజిస్ట్రేషన్, ఆరోగ్య వివరాలను సక్రమంగా నమోదు చేయాలి. హై రిస్క్ గర్భిణీలకు ప్రత్యేక పర్యవేక్షణ, సమయానికి వైద్య సేవలు అందించాలని సూచించారు.గిరిజన , గుత్తికోయల ప్రాంతాల్లో పిల్లల ఆరోగ్యం, తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ముఖ్యంగా నిమోనియా పై అవగాహన కల్పించేందుకు వారికి అర్థమయ్యే విధంగా వీడియోలు, కార్యక్రమాలు రూపొందించాలని ఆదేశించారు. స్థానిక వెదురు వంటి వనరులను వినియోగించి ఆరోగ్య సంరక్షణకు అనువైన వస్తువులు తయారు చేసే శిక్షణ ఇవ్వాలని అన్నారు. శిశువులకు మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు అందించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చుని, దీనిపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. శిశు మరణాల నియంత్రణకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, విధానాల అమలు , వైద్య సేవలు అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశం అనంతరం జిల్లా వ్యాప్తంగా క్షయవ్యాధి (టీబీ) నివారణ మరియు అవగాహన కోసం రూపొందించిన గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, వైద్య నిపుణులు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తులసినగర్ లో పర్యటించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**శేరిలింగంపల్లి ఆగస్టు 12 సమయం న్యూస్ ప్రతినిధి.:** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి నగర్ లో వరద నీరు పొంగి రోడ్ల మీద ప్రవహిస్తూ కాలనీ వాసులకు ఇబ్బందిగా ఉందన్న విషయం తెలుసుకున్నా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి ఇంజినీరింగ్ విభాగం. జల మండలి అధికారులతో కలిసి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఊట నీరు పొంగి డ్రైనేజీ లైన్ గుండా రోడ్లపైకి ప్రవహించడంతో నీరుతో పాటు మట్టి కూడా రోడ్డుపైకి వచ్చి కాలనీ వాసులకు సమస్య ఏర్పడిందని అన్నారు. వెంటనే వరద నీటి ప్రవాహం ఆగేలా చర్యలు తీసుకుని రోడ్డుపై ఉన్న మట్టిని కూడా తొలగించి శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు తెలియచేశారు. ఇప్పుడున్న డ్రైనేజీ లైన్ చిన్నగా ఉండి, నివాసాలు పెరగడంతో నిత్యం నిండిపోయి సమస్య ఏర్పడుతుందని, తొందరలో పెద్ద లైన్ నిర్మించి సమస్యకు శాశ్వత పరిష్కరం చూపిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో ఎ.ఇ శ్రావణి, సమ్మారెడ్డి, మల్లేష్ గౌడ్, రమేష్, పోశెట్టిగౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం బారులు తీరిన రైతన్నలు..!!



**తొగుట ఆగస్టు 12 ( సమయం న్యూస్)** నాట్లు వేసి కలుపు తీసే సమయం కాబట్టి రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తొగుట మండలంలో వివిధ గ్రామాల రైతులు యూరియా కోసం ఇబ్బందులు ఎదుర్కోవడం చాలా దురదృష్టకరమైన విషయం యూరియా కొరతను అరికట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని చెప్పడానికి ఇదే నిదర్శనం అని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రామ్ రెడ్డి అన్నారు.రైతులు వేసిన పంటలకు సరిపడా ఎరువులు దొరకక ఎరువుల కోసం వ్యవసాయ పనులు వదులుకొని దుకాణాల వెంట తిరగాల్సి వస్తోందన్నారు. దుకాణాదారులు రైతులకు ఒకటి రెండు బస్తాలకంటే ఎక్కువ ఇవ్వడం లేదని, ఇచ్చే యూరియా బస్తాలకు రైతుల ఆధార్ కార్డులు పాస్బుక్ జిరాక్స్ తీసుకొని క్యూ నిలబడితేనే ఒక్కొక్కరికి రెండు చొప్పున ఇవ్వడం జరిగింది

### తొగుట లో యూరియా కోసం రైతులు పడిగాపులు..

రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. అరకొరగా అందుబాటులో ఉన్న యూరియా కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు రైతులు నిరీక్షిస్తున్నారు. రోజంతా యూరియా కోసం క్యూలో ఉన్నా రైతులకు పలు ఆంక్షలు పెడుతూ రెండు బస్తాలు అందజేసి అధికారులు చేతులు దులుపుకొంటున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ యూరియా కొరత లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో సరిపడా యూరియా దొరకడం లేదన్నారు. యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నా సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేసీఆర్ పాలనలోనే రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేవని గుర్తుచేశారు.

# గత కొంతకాలంగా రిటైర్డ్ సెటిల్మెంట్ చెల్లింపు చేయాలి.

### రిటైర్డ్ ఆర్ టి సి రిటైర్డ్ ఉద్యోగులు...థామస్ రెడ్డి ఆర్ టి సి యూనియన్

**హైదరాబాద్ ఆగస్టు 12(సమయం న్యూస్) :** ఉద్యోగులతో పాటు ఆర్టీసీ తెలంగాణా మజ్దూర్ యూనియన్ కూడా ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సెటిల్మెంట్ మొత్తాల చెల్లింపు గురించి ఆర్టీసీ యాజమాన్యానికి మరియు ప్రభుత్వ పెద్దలకు పలుమార్లు వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది అని అన్నారు టి యం యు ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి. అందరి కృషి ఫలితంగా జూన్ 2022 నుండి మార్చి 2023 వరకు రిటైర్ అయిన %ు+ూ=ుజ% ఉద్యోగులకు లీవు ఎన్కాశ్మెంట్ చెల్లింపు కొరకు ఆదేశించి అవసరమైన నిధులు సమకూర్చినందుకు ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి, రవాణా శాఖా మంత్రి మరియు ఆర్టీసీ అధికారులకు ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా మిగిలిన వారికి కూడా సాధ్యమైనంత తొందరలో చెల్లింపు జరగడానికి కృషి చెయ్యాలని, దానితో పాటు 2017 వేతన సవరణ బకాయిలు కూడా చెల్లింపు జరిపి రిటైర్డ్ కార్మికుల అవసరాలు తీర్చడమే కాకుండా హయ్యర్ పెన్షన్ లో పెరుగుదలకు యాజమాన్యం మరియు ప్రభుత్వం సహకరించాలని తెలంగాణా మజ్దూర్ యూనియన్ విజ్ఞప్తి చేస్తోంది. వారి సమస్యల పరిష్కారం ద్వారా వారికి అండగా నిలవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో .థామస్ రెడ్డి గారు (ప్రధాన కార్యదర్శి) .రెడ్డి (ప్రెసిడెంట్)కమలాకర్ గౌడ్ (వర్కింగ్ ప్రెసిడెంట్).యాదయ్య, .రెడ్డి . నరేందర్,.పుల్లయ్య, .అలీ మొదలైన ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# గత రాత్రి కురిసిన వర్షానికి జలదిగ్గంధంలో వరంగల్

### వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారి జలమయం.





**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..** గత రాత్రి నుంచి కురిసిన ఎడతెరిపిలేని వర్షానికి వరంగల్ నగరం తడిసి ముద్దయింది లోతట్టు ప్రాంతాలు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అలాగే వరంగల్ నుండి ఖమ్మం వెళ్ళు ప్రధాన రహదారి వరంగల్ అండర్ బ్రిడ్జ్ ప్రాంతం పూర్తి జలమయంగా మారింది ఈ సమస్య ఈనాటిది కాదు గత దశాబ్ద కాలాల నుంచి ఉన్న సమస్య ఏది కానీ పట్టించుకోని నాయకులు అధికారులు చినుకు పడిందంటే చాలు అండర్ బ్రిడ్జి ప్రాంతం పూర్తిగా జలదిగ్బంధంలోకి వెళ్ళిపోతుంది ఈ సమస్యకు పరిష్కారం ఎన్నడూ అని ఎదురుచూస్తున్న ప్రజలు ఈ సమస్య ఇక పరిష్కారం లేద ఎన్ని ప్రభుత్వాలు మారినా సమస్యలు మాత్రం తీరడం లేదు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా ప్రజాప్రతినిధులు ఈ సమస్యను పరిష్కరించాలని కోరుకుంటున్నారు...అలాగే లోతట్టు ప్రాంతాలు శాఖ రాసుకుంటా తదితర ప్రాంతాల ప్రజలను వరంగల్ నగరGWMC కమిషనర్ సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది.

# జిన్నారంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**పటాన్ చెరు(జిన్నారం), ఆగస్టు 12, సమయం న్యూస్ :** సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన జిన్నారంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘర్ ఘర్ తిరంగా ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర సమరయోధులను స్మరించుకొని, దేశ రక్షణ కోసం ఆపరేషన్ సింధూర్ లో వీరమరణం పొందిన భారత సైనికులకు నివాళులు అర్పించారు. దేశ ప్రధాని ఆకాంక్ష లో భాగంగా స్వతంత్ర దినోత్సవ వేడుకల రోజు ప్రతి ఇంటి పైన జాతీయ జెండా ఎగరవేయాలని ఆయన సూచించారు. ప్రతి భారతీయుడు దేశం పట్ల అంకితభావంతో పనిచేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వంగేటి రాజిరెడ్డి, పూడూరు సుధాకర్, కమ్మరి కృష్ణ, మద్దూరి రాజు, అశోక్, దుబ్బ శ్రీనివాస్, వెంకటేష్, మాణిక్యం, బాలయ్య, అశోక్, మాణిక్యం , బాలయ్య, తొర్రి అశోక్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు సరికాదు

### మండల బిజెపి అధ్యక్షుడు పడిగదాసు



**వెల్దుర్తి ఆగస్టు 12 (సమయం న్యూస్ ):** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి కూల్చివేతకు నిరసనగా తలపెట్టిన “చలో హైదరాబాద్” సందర్భంగా ‘ వెల్దుర్తి మండలం లోని బిజెపి నాయకులను మంగళవారం రోజు పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు దాసు మాట్లాడుతూ పెద్దమ్మ గుడి సందర్శనకు వెళ్లకుండా పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని అన్నారు.పెద్దమ్మ గుడిని కూల్చి వేయడం అమానుషమని పేర్కొన్నారు.అరెస్టులతో హిందువులను కట్టడి చేయలేరని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ, మండల అధ్యక్షుడు పడిగ దాసు, మండల ఉపాధ్యక్షుడు కుస్తీ బాలకిషన్, నాగరాజు,నరేష్, తదితరులున్నారు.

## చెరువుల పునరుద్ధరణ కోసం కఠిన చర్యలు

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్,





**శేరిలింగంపల్లి ఆగస్టు 12 సమయం న్యూస్.:**చెరువుల పునరుద్ధరణ కోసం సత్వరమే చర్యలు తీసుకుంటుందని ఈఈ ఇరిగేషన్ నారాయణ,ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ ఈ.ఈ ఇంద్ర బాయి. డీఈ శ్రీదేవి,ఏఈ. ప్రశాంత్,మన్యం నాయక్ ,ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్ రెడ్డి.నియోజకవర్గ నాయకులు.కాలనీ నివాసులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాధాపూర్ డివిజన్ కానమేట్‌లోని మొండి కుంట చెరువు వద్ద నాళాల పునరుద్ధరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ వర్షాల సమయంలో నీరు నిలవడం వల్ల వరదల సమస్యలపై స్థానిక కాలనీ సభ్యులు తమ ఆందోళనలు వ్యక్తం చేశారు. అనంతరం,డీ సిల్టింగ్,బండ్ల మరమ్మతులు,పునరుద్ధరణ,కాల్వల పునరుద్ధరణపై దృష్టి సాధించడం జరుగుతుందని కాలనీ సభ్యులకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు సయ్యద్ గౌస్,రాజేష్,ప్రశాంత్, రాము,చౌదరి,కిషోర్,రవి,వర్మ,చంద్రశేఖర్ పాల్గొన్నారు..

## విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడం కోసమే టిఎల్ఎం మేళా

మండల విద్యాధికారి సీతారాం



**వెల్దుర్తి ఆగస్టు 12, ( సమయం న్యూస్ ):**వెల్దుర్తి మండల కేంద్రంలో మంగళవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో బోధన అభ్యసన సామాగ్రి మేళాను నిర్వహించారు.విద్యార్థులు తయారుచేసిన స్టాళ్లను ప్రదర్శించారు. మండల విద్యాధికారి సీతారాం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మేళా ప్రదర్శన యొక్క ప్రధాన లక్ష్యాలు. ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధనకు అవసరమైన సామాగ్రిని వినియోగిస్తూ బోధన చేయాలని,,బోధన అభ్యాసన సామాగ్రిని నిత్యం తయారు చేసుకోవాలని సూచించారు.అమూర్త భావనపై అవగాహనకు అవసరమైన సామాగ్రిని తయారు చేసుకుని వినియోగించాలని,, విద్యార్థుల స్వీయ అభ్యాసనకు అవకాశం పెంచడం,తరగతి సామర్థ్యాలకు అనుగుణంగా అభ్యసన సామాగ్రిని ప్రదర్శించడంతో తరగతి గదిని ఆకర్షియంగా తయారు చేయవచ్చునని తెలిపారు ఈ మేళా కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల నుండి టిఎల్ఎం తయారు చేసుకుని వచ్చి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఎ యాదగిరి, రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య మరియు మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఆరుగురు గోల్డ్ షాపు లోపలకి వెళ్లగానే ఏం చేశారో తెలుసా..

కంప్లీట్ సీసీ టీవీ వీడియో...



**శేరిలింగంపల్లి ఆగస్టు 12 సమయం న్యూస్.:** చందానగర్ ప్రాంతం జనాల రద్దీ ఎక్కువగా ఉండే ఈ ఏరియాలో మంగళవారం ఉదయం చోటుచేసుకున్న ఘోర దోపిడి సంచలనం రేపింది. ఖజానా జ్యువెలరీ షోరూం లక్ష్యంగా ఆరుగురు దుండగులు పక్కా ప్లాన్‌తో దాడి చేశారు.లోపలకి ప్రవేశించిన వెంటనే ముగ్గురు నిందితులు కత్తులు, తుపాకీలతో బెదిరించి స్టాఫ్ మొత్తాన్ని ఒక చోట కూర్చోబెట్టారు. మిగతా ముగ్గురు నిందితులు షోరూం డిస్‌ప్లే కౌంటర్ల వద్దకు దూసుకెళ్లి.. అందులో ఉంచిన బంగారు ఆభరణాలపై సంచుల్లో వేశారు. సిబ్బంది అడ్డుకునే యత్నం చేయగా.. రెండు రౌండ్ల కాల్పులు జరిపారు. ఈ ఘటనలో డిప్యూటీ మేనేజర్ కాలికి గాయాలయ్యాయి. గ్లాస్ షోకేసులను పగలగొట్టేందుకు ప్రత్యేక పరికరాలు ఏం వాడకుండా.. చేత్తోనే బలంగా కొట్టి పగలగొట్టారు. ఈ సమయంలో ఒక నిందితుడి చేతికి గాయమై రక్తం కారింది. అయినా అతడు ఆగకుండా మిగిలిన ఆభరణాలను సర్దేసి బ్యాగులో వేసేశాడు. మొత్తం మూడు భారీ బ్యాగుల్లో బంగారు ఆభరణాలను నింపారు. దాదాపు పది నిమిషాల వ్యవధిలోనే లూటీని ముగించి, స్టాఫ్‌ను హోస్టేజ్‌గా ఉంచిన పరిస్థితిలోనే నిందితులు బయటకు వెళ్లిపోయారు.సమాచారం అందుకున్న వెంటనే చందానగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని షోరూంను సీజ్ చేశారు. సీసీటీవీ ఫుటేజీలు స్వాధీనం చేసుకొని నిందితుల కదలికలను ట్రాక్ చేస్తున్నారు. షోరూం లోపల, బయట ఉన్న కెమెరా ఫుటేజీలను పరిశీలించి దుండగుల గుర్తింపుపై ఫోకస్ పెట్టారు. నిందితులను పట్టుకునేందుకు 10 బృందాలు రంగంలోకి దిగాయి. నిందితులు షోరూం లేఅవుట్‌ను ముందుగానే రివ్యూ చేసి.. దోపిడికి వచ్చినట్లు అనుమానిస్తున్నారు.

## నేతాజీ నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికై ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కృషి...



కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి వినతి పత్రాలు

అందజేసిన కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్..

**శేరిలింగంపల్లి ఆగస్టు 12 సమయం న్యూస్.:** గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీ అభివృద్ధి కొరకై ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి సంయుక్తంగా నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ సమస్యలతో కూడిన వినతిని అందజేశారు.ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ నేతాజీ నగర్ కాలనీలో అండర్ డ్రైనేజ్ పైప్ లైన్ సాయిబాబా గుడి కమిటీ హాల్ నుండి నల్లగండ్ల చెరువు నాలా వరకు లేదని. తొందరగా పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ.కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కివినతి పత్రం అందజేశారు. కాలనీలో పలు చోట్ల సిసి రోడ్లు ఓపెన్ నాలాలు భారీ వర్షాలకు శిథిలావస్థకు చేరుకున్నాయని. అవి తొందరగా మరమ్మత్తులు చేయించాలని బేరి రామచంద్రర్ యాదవ్ కోరారు. కాలనీ నుండి మురుగునీరు వెళ్లడానికి అవుట్ లెట్ కూడా లేదని. ఔట్లెట్ కూడా ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుల్మోర్ పార్క్ అధ్యక్షులు షేక్ ఖాసిం, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్ నేతాజీ నగర్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, జయ రెడ్డి రాధా రాణి రెడ్డి,, గంగమ్మ, చిట్టెమ్మ లాల్ రెడ్డి, మౌలానా, అసోసియేషన్ సభ్యులు పాల్గొని వినతిపత్రం అందించారు.

## రాష్ట్రానికి మూడ్రోజుల పాటు భారీ వర్ష సూచన.

- జాగ్రత్తగా ఉండాల్సిందే తప్ప..
- మరో మార్గం లేదు..



**శేరిలింగంపల్లి ఆగస్టు 12 సమయం న్యూస్. :** తెలంగాణ రానున్న మూడో రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ డైరెక్టర్ నాగరత్నం తెలిపారు. ఉపరితల ఆవర్తనం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఈ భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేశారు,రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని, కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ డైరెక్టర్ తెలిపారు. వరంగల్, ములుగు, భూపాలపల్లి, కరీంనగర్, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు.అటు హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి జిల్లాలో కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని తెలిపారు. ఈ నెల 14, 15తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. దీంతో పాటు కొన్ని జిల్లాల్లో 20 నుంచి 25 సెంటిమీటర్లకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేశారు.

## అభియన్స్ ఇంటర్నేషనల్ స్కూల్ అఫ్ మ్యూజిక్ స్కూల్ ప్రారంభం

కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్



**కొండాపూర్ ఆగస్టు 12 సమయం న్యూస్. :** కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అభియన్స్ ఇంటర్నేషనల్ స్కూల్ అఫ్ మ్యూజిక్ యాజమాన్యం జరీన్కు శుభాకాంక్షలు తెలియజేశారు. మరిన్ని శాఖలుగా విస్తరించి, అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## వరుస దొంగతనలతో ప్రకృతివనం కాలనీ వాసుల బెంబేలు

- తలలు వేసిన ఇల్లే లక్ష్యంగా మూడు ఇళ్లల్లో చోరీ



**పటాన్ చెరు (గుమ్మడిదల), ఆగస్టు 12, సమయం న్యూస్ :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని అన్నారం గ్రామ శివారులో గల ప్రకృతి వనం కాలనీలో సోమవారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. వరుసగా నాలుగు రోజుల సెలవులు రావడంతో ఇంటికి తాళాలు వేసి ఊర్లోకి వెళ్లిన ఇండ్లనే లక్ష్యంగా చేసుకొని, మూడు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు స్థానికులు తెలిపారు. గత మూడు రోజుల క్రితం ఒక ఇంట్లో చోరికి పాల్పడ్డ దొంగలు, ప్రస్తుతం ఏకంగా మూడు ఇళ్లలో చోరీ కి పాల్పడ్డారని అన్నారు. రాత్రి వేళలో పోలీసుల పెట్రోలింగ్ లేకపోవడం వల్లే పరిశుద్ధ దొంగతనాలు జరుగుతున్నాయని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు . ఇప్పటికైనా పోలీసులు సరైన నిగా పెట్టి రాత్రిపూట పెట్రోలింగ్ నిర్వహించాలని కాలనీవాసులు వేడుకున్నారు. ఇట్టి విషయమై పోలీసులను వివరణ అడగగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మధ్యాహ్నం 3 గంటల్లోగా ఆఫీస్‌ల నుంచి ఇళ్లకు వెళ్లిపోండి

ఉద్యోగులకు హైదరాబాద్ పోలీసుల సూచన...



**శేరిలింగంపల్లి ఆగస్టు 12 సమయం న్యూస్..** హైదరాబాద్ నగర వ్యాప్తంగా మంగళవారం భారీ వర్ష సూచన ఉందని, ఈ నేపథ్యంలో అత్యవసరం అయితేనే బయటకు రావాలని తెలంగాణ పోలీసులు అధికారిక 'ఎక్స్' వేదికగా నగరవాసులకు సూచించారు.మధ్యాహ్నం 3 గంటల్లోగా ఇళ్లకు చేరుకునేలా చూసుకోండని, సాయంత్రం షిఫ్ట్ ఉన్నవారు ఇంటి నుంచే పని చేసేలా ప్లాన్ చేసుకోగలరని పోలీసులు సూచించడం గమనార్హం.సిటీలో కొన్నిరోజులుగా పగలంతా ఎండ, రాత్రి వర్షాలు కురుస్తున్నాయి. ఫలితంగా లోతట్టు ప్రాంతాలు నీట మునిగి, ప్రధాన రహదారులపై వరద నీరు నిలిచిపోతోంది. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం కూడా ఇలాగే మోస్తరు వర్షం పడింది. మంగళవారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు జంట జలాశయాలకు వరద నీరు వచ్చి చేరుతుంది.హిమాయత్‌సాగర్ పూర్తిగా నిండిపోవడంతో జలమండలి అధికారులు 3 గేట్లను తెరిచి నీటిని దిగువకు పంపిస్తున్నారు. హిమాయత్‌సాగర్ పూర్తి నీటి మట్టం 1763.50 అడుగులు ఉండగా ప్రస్తుతం 1761.75 అడుగులుగా నమోదై ఉంది. ఇన్ ఫ్లో 1000 క్యూసెక్కులు కాగా అవుట్ ఫ్లో 4800 క్యూసెక్కులుగా ఉంది. ప్రస్తుతం 3 గేట్లను మూడు ఫీట్ల చొప్పున ఎత్తి నీటిని దిగువ ప్రాంతానికి వదులుతున్నట్లు జలమండలి అధికారులు తెలిపారు. హిమాయత్ సాగర్ గేట్లు ఓపెన్ చేయడంతో ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుపై నుంచి రాకపోకలు నిలిపివేశారు. నిత్యం రద్దీగా ఉండే ఈ సర్వీస్ రోడ్డుపై నుంచి వాటర్ వెళ్లడంతో రాజేంద్రనగర్ పోలీసులు రాకపోకలు నిలిపివేశారు.

# నందిగామ, భానూర్, క్యాసారం గ్రామాలను మున్సిపాలిటీలో కలపండి

- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, పాలిటెక్నిక్ కళాశాలలకు త్వరితగతిన భూకేటాయింపులు చేయండి
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కోరిన పటాన్ చెరు ఎమ్మెల్యే



**పటాన్ చెరు, ఆగస్టు 12, సమయం న్యూస్ :** పటాన్ చెరు మండల పరిధిలోని భానూరు, నందిగామ, క్యాసారం గ్రామపంచాయతీలను సమగ్ర అభివృద్ధి కోసం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్యను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం సంగారెడ్డి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై కలెక్టర్ తో చర్చించారు. ప్రధానంగా ప్రభుత్వం ఇటీవల పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలో ఇంద్రేశం, జిన్నారం కేంద్రాలుగా నూతన మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడంతో పాటు,వీటి పరిధిలోని గ్రామాలను డీ నోటిఫికేషన్ చేస్తూ గెజిట్ విడుదల చేసిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో పటాన్ చెరు మండల పరిషత్ పరిధిలోని మెంత్తం 19 గ్రామపంచాయతీలలో భానూరు, నందిగామ, క్యాసారం గ్రామాలు మాత్రమే మండల పరిధిలో మిగిలిపోయాయని తెలిపారు. మిగిలిన గ్రామాలు ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపాలిటీల పరిధిలోకి వెళ్ళాయని పేర్కొన్నారు. పైన పేర్కొన్న మూడు గ్రామాలు మరింత అభివృద్ధి, మెరుగైన పరిపాలన సౌలభ్యం కోసం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనం చేయాలని కోరారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు.గతంలో కోరిన విధంగా నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాల నిర్మాణం కోసం పటాన్ చేరు రెవెన్యూ పరిధిలోని పోచారం గ్రామ పరిధిలో గల సర్వే నంబర్ 69లో త్వరితగతిన భూమి కేటాయింపులు చేయాలని మరోమారు విజ్ఞప్తి చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించిన తరగతులు పటాన్ చెరు పట్టణంలోని డిగ్రీ కళాశాల భవనంలో ప్రారంభమయ్యాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు భవన నిర్మాణాలు పూర్తయితే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం ప్రభుత్వం ఇప్పటికే 200 కోట్ల రూపాయలు నిధులు కేటాయించడంతో భూమి కేటాయించిన వెంటనే పనులు ప్రారంభించవచ్చని పేర్కొన్నారు.ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామ పరిధిలో గల కొత్త కుంట, పాపాయిగూడ కుంట, గొల్లవానికుంట, ఉబ్బాని కుంట, వడ్లవానికుంట, ఆరోటోని కుంటల పరిధిలోని 39 ఎకరాల ఆరు గంటల భూమి పూర్తిగా ఆక్రములకు గురైందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కుంటలు ఆక్రమణలకు గురి కావడం మూలంగా వీటిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలు స్థానిక పరిశ్రమలలో కూలీలుగా పనిచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆరు కుంటల పరిధిలో ఆక్రమణలు తొలగించి చేపల పెంపకానికి అనువుగా తీర్చిదిద్దాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై ఇప్పటికే హైడ్రా కమిషనర్ తో పాటు, నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అధికారులకు సైతం విన్నవించడం జరిగిందని తెలిపారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య త్వరలోనే భూమి కేటాయింపులపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాశమైలారం గ్రామ పరిధిలో కుంటల అక్రమలపై వెంటనే విచారణ చేపడతామని తెలిపారు.

## 2030 నాటికి ఈ మూడు ప్రమాదకర వ్యాధులు ఉండవు..

### అద్భుతమైన విషయం చెప్పిన వైద్య విద్యార్థి..



**శేరిలింగంపల్లి ఆగస్టు 12 సమయం న్యూస్ :** వైద్య విజ్ఞాన శాస్త్రం ఎంతో అభివృద్ధి చెందింది. వైద్య శాస్త్రంలో సాంకేతికత, చికిత్సా విధానాలు, రోగ నిర్ధారణ పద్ధతులు ఎన్నో రెట్లు మెరుగయ్యాయి.ఫలితంగా, ప్రజల జీవితకాలం పెరిగింది.. వ్యాధుల నుండి కోలుకునే అవకాశాలు మెరుగుపడ్డాయి.. అత్యంత ప్రమాదకరమైన వ్యాధులను నయం చేయడం ఇకపై కేవలం కల మాత్రమే కాదనే స్థాయికి వైద్య శాస్త్రం అభివృద్ధి చెందింది. వాటిని పూర్తిగా నిర్మూలించడానికి మనం కొన్ని అడుగుల దూరంలోనే ఉన్నట్లు కనిపిస్తోంది. బుడాపెస్ట్‌కు చెందిన ఒక వైద్య విద్యార్థి "క్యాన్సర్, అంధత్వం, పక్షవాతం 2030 నాటికి పూర్తిగా నిర్మూలించబడవచ్చు" అని ప్రకటించిన తర్వాత ఇటీవల ఒక ఆశ్చర్యకరమైన వాదన.. ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఈ డిజిటల్ సృష్టికర్త ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు ఈ పరిస్థితులను ఎదుర్కోవడానికి అధునాతన టీకాలు, ఆధునిక చికిత్సలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగిస్తున్నారు.

**ప్రాణాంతక వ్యాధుల నుంచి ఉపశమనం..**
**వైద్య విద్యార్థి క్రిస్ క్రిసాంథౌ ఏమన్నారంటే..**

"2030 నాటికి పూర్తిగా నిర్మూలించబడే మూడు వ్యాధులు ఇక్కడ ఉన్నాయి. మొదటిది, క్యాన్సర్. కీమోను మర్చిపోండి, పరిశోధకులు ఇప్పుడు మీ రోగనిరోధక వ్యవస్థను సైన్యంలా కణితులపై దాడి చేయడానికి శిక్షణ ఇవ్వడానికి క్యాన్సర్ వ్యాక్సిన్‌లను ఉపయోగిస్తున్నారు. వ్యక్తిగతీకరించిన వ్యాక్సిన్‌లు, జన్యు సవరణ, మందులు కూడా చివరి పరీక్ష దశలో ఉన్నాయి. క్యాన్సర్ త్వరలో చికిత్స చేయగలదని, నిర్వహించదగినదని.. ఇకపై ప్రాణాంతకం కాదని చాలా మంది నిపుణులు విశ్వసిస్తున్నారు."రెండవది, అంధత్వం.. జన్యు సవరణ, మూల కణాలకు ధన్యవాదాలు చెప్పవచ్చు.. రెటీనా వ్యాధులతో బాధపడుతున్న రోగులు తిరిగి చూపును పొందుతున్నారు. ఇప్పటికే ప్రాజెక్టులు ఇద్దరు అంధ రోగులకు తిరిగి చూడటానికి సహాయపడ్డాయి.. ప్రైమ్ ఎడిటింగ్ అనే కొత్త సాంకేతికత వారసత్వంగా అంధత్వానికి కారణమయ్యే జన్యు ఉత్పరివర్తనలను సరిచేయగలదు."మూడవది, పక్షవాతం. చైనాలో, పూర్తి పక్షవాతం ఉన్న ఇద్దరు వ్యక్తులు మెదడు ఇంప్లాంట్లు, వెన్నుపాము ఉద్దీపనల కలయికను ఉపయోగించి మళ్ళీ నడిచారు. మెదడు అక్షరాలా వెన్నెముక గాయాన్ని దాటవేసి నేరుగా కాళ్ళకు సంకేతాలను పంపింది" అని వైద్య విద్యార్థి క్రిస్ క్రిసాంథౌ జోడించారు.

## సిపిఎం మండల నేతపై తాహాసిల్దార్ జులుం

### నీకు కామన్ సెన్స్ ఉందా అంటూ ఆగ్రహం



**వెల్దుర్తి ఆగస్టు 12, ( సమయం న్యూస్):** సిపిఎం నేతపై మహిళ తహసిల్దార్ పరుష పదజాలం వాడారు.ప్రజాసమస్యలను అడిగిన తనపై తహసీల్దార్ బాలలక్ష్మీ దురుసుగా ప్రవర్తించారని మండల కార్యదర్శి గౌరీ తెలిపారు.వెల్దుర్తి మండలం బండపోస నుపల్లి గ్రామానికి చెందిన చింతల గౌరీ గత కొన్ని సంవత్సరాలుగా సిపిఎం పార్టీలో పనిచేస్తు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా పనిచేస్తున్నారు. మంగళవారం అదే తరహాలో వెల్దుర్తి తాహాసిల్దార్ బాలలక్ష్మి చాంబర్ కు గౌరీవెళ్లి సమస్యలను తాహాసిల్దార్ కు విన్నవిస్తుండగా ఎకంగా తాహా సిల్దార్ అగ్రహానికి గురై గౌరీ మండలనేత అనిచూడకుండా నేను తహాసిల్దార్ నీ నీకు కామన్ సెన్స్ ఉందా అంటు ఆగ్రహం వ్యక్తంచేశారు.పైగాతాహాసిల్దార్ తానే కొద్దిసేపు విలేకరి అవతారం ఎత్తి,మండలనాయకుడు గౌరీ ఎదోతప్పు చేస్తున్నట్లుగా తన సెల్ఫోన్లో వీడియో చిత్రకరించారు.దీనితో అవమానానికి గురైన గౌరీ, కార్యాలయం ఆవరణలో బైటాయించి తాహాసిల్దార్ కు వ్యతిరేకంగా పార్టీ కార్యకర్తలతో ఆందోళన చేపట్టారు.తాహాసిల్దార్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.అప్పటికూడా తాహాసిల్దార్.స్పందించకుండా కార్యాలయంలోనే కూర్చున్నారు.విషయం తెలుసుకున్న తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి కల్పించుకొని సిపిఎం జిల్లా బాధ్యులు మహేందర్ రెడ్డి కి ఫోన్ చేసి కార్యాలయం వద్ద రాదంతం వద్దని ఎవైనాసమస్యలు ఉంటే నేరుగా నావద్దకే రావాలని పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో, గౌరీ ఆందోళన విరమించారు.వెల్దుర్తి తాసిల్దార్ కార్యాలయం లోపనులు సకాలంలో జరగడంలేదని ,చిన్న చిన్న పనులకు, నేలలుగడుస్తున్న కావడంలేదని,తాహాసిల్దార్ తీరుపై,ప్రజలు,మండిపడుతున్నరు.

## మున్సిపాలిటీలలో వన మహోత్సవ కార్యక్రమం

### బొల్లారం, గడ్డ పోతారం మున్సిపాలిటీలలో మొక్కలను పంపిణీ చేసిన కమిషనర్ లు



**పటాన్ చెరు (జిన్నారం), ఆగస్టు 12, సమయం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం 72వ రోజు బొల్లారం మున్సిపల్ పరిధిలో బీసీ కాలనీలోని నారాయణ కళాశాల సమీపంలో మొక్కలు నాటి మన మహోత్సవ కార్యక్రమాన్ని కమిషనర్ బి కిషన్ నిర్వహించారు. గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఒక చెట్టును పెంచాలని కమిషనర్ వెంకటరామయ్య చెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందారం మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటిలో ఒక మొక్క నాటాలని గ్రామస్తులకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీల మేనేజర్లు ఏఈలు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు చిత్తశుద్ధితో సేవలు అందించాలి

### డాక్టర్ ఆచార్య మద్దెల శివకుమార్
### టూ టౌన్ హౌస్ ఆఫీసర్ ప్రతాప్ కు ఘన సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం , ఆగస్ట్ 12 : (సమయం న్యూస్) :** పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరగాలని తద్వారా ఆ వ్యవస్థపై ప్రజల్లో మరింత నమ్మకం పెరుగుతుందని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఆచార్య మద్దెల శివకుమార్ అన్నారు. ఇటీవల నూతనంగా రెండవ టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రతాప్ ని స్టేషన్లో మంగళవారం ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తన సంఘ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలతో స్వాగతించి శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మద్దెల మాట్లాడుతూ పోలీసు వృత్తి ఎంతో పవిత్రమైందని పేర్కొన్నారు. సమాజంలోని శాంతిభద్రతలను కాపాడడానికి ఎంతో గురుతర బాధ్యత ఉంటుందన్నారు. పోలీసుల పవర్ పేద వర్గాలకు బడుగు బలహీన వర్గాలకు అట్టడుగు వర్గాలకు బాధితులకు న్యాయం జరిగించడానికి మాత్రమే ఉపయోగపడాలనిఅప్పుడే పోలీసు వృత్తికి నిజమైన సార్ధకత అని అన్నారు. ఇప్పుడు ఫ్రెండ్లీ పోలీసింగ్ నడుస్తున్నదని తద్వారా సామాన్య ప్రజలకు సైతం న్యాయం అందుబాటులోకి వస్తున్నదని పోలీసు వ్యవస్థ మొదట నేర చరిత మూలాలను కనిపెట్టి ఆ దిశగా ప్రజలలో చైతన్యం కలిగించాలని పిలుపునిచ్చారు.

సన్మాన గ్రహీత సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ ఇలాంటి ప్రజా సన్మానాలు మాలో ఎంతో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేద వర్గాలకు అట్టడుగు వర్గాలకు అమాయకులకు నిర్దోషులకు న్యాయాన్ని కలిగించే దిశగానే మా పరిపాలన సాగుతుందని పేర్కొంటూ ఆచార్య డాక్టర్ మద్దెలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో రెండవ టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రతాప్, భారతరత్ అంబెద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేందర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికల పుష్పలత, జిల్లా ప్రధాన కార్యదర్శి లావణ్య, కార్యదర్శి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కాజీపల్లిలో బోనాల పండుగకు ఆహ్వానం



సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజీపల్లిలో బోనాల పండుగను ఈ నెల 17, 18 తేదీలలో గ్రామస్తుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గారిని ప్రత్యేక ఆహ్వానం అందజేశారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజేష్,కుమ్మరి సాయన్న, కుమ్మరి శ్యామ్, సూర్య నారాయణ, బండిశ్రీకాంత్ గౌడ్, పాల్గొన్నారు.

# ఫుట్‌పాత్‌లపై కబ్జాలు -పాదచారులకు, ట్రాఫిక్‌కు ఇబ్బందులు

**బాన్సువాడ (సమయం న్యూస్) :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని ప్రధాన రహదారితో పాటు తాడ్కోల్ రోడ్డులో కూడా ఫుట్‌పాత్‌లు విస్తృతంగా ఆక్రమించబడ్డాయి. పాదచారులకు అనుకూలంగా నిర్మించిన మోడల్ ఫుట్‌పాత్‌లు సహా పాదప్రాంతాలను వ్యాపారులు కబ్జా చేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. రాష్ట్ర హైవేగా మారిన ఈ రహదారులపై వాహనాల రద్దీ అధికంగా ఉండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం పెరుగుతోంది.



**బస్టాండ్ పరిసరాల్లో పరిస్థితి మరింత తీవ్రం**

ప్రత్యేకించి బస్టాండ్ ప్రాంతంలో తినుబండారాల దుకాణాలు, ప్లాస్టిక్ వస్తువుల దుకాణాలు, పూల దుకాణాలు, తాత్కాలిక వ్యాపార స్టాళ్లు ఇలా ఎన్నో పాదచారుల మార్గాలపై, డ్రైనేజీపై వరుసగా నిలబడ్డాయి. ఈ కారణంగా పాదచారులు రోడ్డుపైనే నడవాల్సి వస్తుంది. దీనివల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా మహిళలు రోడ్డు దాటే సమయం లో ప్రమాదాలకు గురి కావాల్సివస్తోంది.

**ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకోని వ్యాపారులు**

కోట్లాది రూపాయలతో బాన్సువాడ పట్టణాన్ని శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి సుందరంగా తీర్చిదిద్దినప్పటికీ ఆక్రమణలతో అనేక సమస్యలు తలెత్తున్నాయి. మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేసినా వ్యాపారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. పాదచారుల హక్కులు, రోడ్డు భద్రతపై అవగాహన లేకుండా వ్యాపారం కొనసాగిస్తున్నారు. మున్సిపల్ అధి కారులు నోటీసులు జారీచేసిన ఆక్రమణలు తొలగిం చు కోవడం లేకపోవడం తో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

**చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు**

మున్సిపల్ మరియు పోలీసు శాఖలు సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కొందరు 'కోరాడ ఝుళిపించాలి' అనే స్థాయిలో ఆక్రమణ దారులపై చర్యలు తీసుకుంటేనే మార్పు వస్తుందని అంటున్నారు.

**సమస్య పరిష్కారానికి అవకాశాలు**

నిపుణుల అభిప్రాయం ప్రకారం, స్థానిక మున్సిపల్ అధికారులు, పోలీసులు కలసి క్రమపద్ధతిలో తనిఖీలు జరిపి ఆక్రమణలను తొలగిస్తే సమస్య తక్షణమే పరిష్కారం అవుతుంది. పాదచారుల భద్రత కోసం ప్రజలు కూడా సహకరించాలని సూచిస్తున్నారు.

# పేదోని గూడుకు జరిమానాల బహుమానం

- బ్రతిమిలాడిన విడిచిపెట్టని వైనం
- ఇందిరమ్మ ఇంటికి ఇసుక గండం





**వెల్దుర్తి ఆగస్టు 12, ( సమయం న్యూస్ ):** వెల్దుర్తి మండలం నెల్లూరు గ్రామం చిన్న శంకరంపేట మండలం ధర్పల్లి గ్రామాల మధ్యలో గల హల్దీ వాగు నుండి చిన్న శంకరంపేట మండలం భగీర్తి పల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు మాయ కాల నవనీత భర్త సిద్ధిరాములు ఇంటి నిర్మాణం కోసం ట్రాక్టర్లో ఇసుక తరలిస్తుండగా, నెల్లూరు వైపు నుండి వెళ్లిన వెల్దుర్తి పోలీసులు ఈ ఆగస్టు 7న ట్రాక్టర్ ను పట్టుకొని వెల్దుర్తి తహసిల్దార్ కు అప్పగించారు. రూ. 50 వేల జరిమానా చెల్లిస్తేనే ట్రాక్టర్ విడిచిపెడతానని చెప్పడము బాధితుడు బతిమిలాడడం వల్ల చివరికి రూ .20,000 రూపాయల డిడి, చెల్లించాలని చెప్పగా బాధితుడు సిద్ధిరాములు ధర్పల్లి మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి వద్దకు వెళ్లి తన గోడు విన్నవించడం జరిగింది. దీంతో రాజశేఖర్ రెడ్డి వెల్దుర్తి తహసిల్దార్ బాల లక్ష్మి తో మాట్లాడి పేదవాడు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసమే ఇసుకను తీసుకెళు న్నాడని, అందుకు రూ. 5000 డిడి చెల్లించి తీసుకొస్తామని, ట్రాక్టర్ ను విడిచి పెట్టాలని చెప్పి అతను వెళ్లిపోయారు. రూ. 5వేల డిడి కట్టి డిడి పత్రాలతో పాటు మంగళవారం నాడు రాజశేఖర్ రెడ్డి, బాధితుడు బాగిర్తి పల్లి గ్రామానికి చెందిన సిద్ధిరాములు తో కలసి వెల్దుర్తి తాసిల్దార్ కార్యాలయానికి వచ్చారు. డిడి తాహసిల్దార్ బాల లక్ష్మికి ఇవ్వగా 5,000 డిడిని ఎట్టి పరిస్థితిలో తీసుకోను అని 20,000 రూపాయల డిడి కట్టవలసిందే అని తాహాసిల్దార్ బాల లక్ష్మీ అన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ట్రాక్టర్ను చిన్న శంకరంపేట మండల పరిధిలోని ధర్పల్లి గ్రామ శివారులో గల వాగులో వెల్దుర్తి పోలీసులు పట్టుకున్నారని, వెల్దుర్తి మండలం లో పట్టుకోలేదని, అయినా పట్టుకున్న ట్రాక్టర్లు చిన్న శంకరంపేట పోలీస్ స్టేషన్లో అప్పగించాలని, అలా కాకుండా వెల్దుర్తి తహసిల్దార్ కి ఎందుకు అప్పగించారన్నారు.



ఇంద్రమ్మ ఇంటి నిర్మాణం కోసం తీసుకెళ్తున్న ఇసుకను పట్టుకొని ఇంటి నిర్మాణం జరగకుండా అధికారులే అడ్డుకుంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు, తూప్రాన్ ఆర్డీవో కు ఫిర్యాదు చేస్తామని వెల్దుర్తి తాహాసిల్దార్ అడ్డగోలుగా జరిమానాలు విధించడం భావ్యం కాదని రాజశేఖర్ రెడ్డి, బాధితుడు సిద్ధిరాములు ఆవేదన వ్యక్తం చేశారు.

# అంతర్జాతీయ యువజన దినోత్సవం

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్..

**శేరిలింగంపల్లి ఆగస్టు 12 సమయం న్యూస్ :** అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని భేల్ లో శేరిలింగంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ పూలపల్లి వెంకటరమణ రిటైర్డ్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విచ్చేసి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ " ఐక్యరాజ్యసమితి సమితివారు 2000వ సంవత్సరము నుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 12తేదీన నాడు ఒక ప్రత్యేక నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు మరియు అంతకు మించి స్థానిక యువత చర్యలు'బి అనే నినాదంతో నిర్వహిస్తున్నారు. దీని యొక్క ప్రధాన ఉద్దేశ్యం యువతకు సంబంధించిన సమస్యలు, విద్యా, ఉపాధి, శిక్షణ, రాజకీయ, సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక రంగంతో సహా వివిధ రంగాలలో యువత ప్రాధాన్యతను గురించి తెలియజెప్పటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. యువశక్తితోనే ఏ దేశ ప్రగతియైన ఆధారపడి ఉంటుంది. యువత అంటే ఎనర్జీ, ట్రిగ్గర్ నొక్కిన తరువాత దూసుకెళ్ళేందుకు సిద్ధంగా ఉండే బుల్లెట్ లాంటి వారే యువతన్నారు. వాళ్ల అలోచనలు మెరుపు వేగం, చేతలలో చురుకుదనం, తలచుకుంటే ఏదైనా చేసి చూపించే సత్తా వాళ్ళ స్వంతం. నేటి యువతను బట్టి రేపటి భవిష్యత్తు ఉంటుంది. యువత బాధ్యతతో మెలగాలి. తమ కుటుంబాలను, సమాజాన్ని, దేశాన్ని కాపాడాలి. ఈనాడు సమాజంలో శాస్త్ర,



సాంకేతిక రంగాలలో క్రొత్త, క్రొత్త సాంకేతికత వచ్చింది. ఆ సాంకేతికతలను అందిపుచ్చుకొని విద్యా, ఉపాధి రంగాలలో పురోభివృద్ధి సాధించాలంటే ఏకాగ్రత, పట్టుదల, కృషి ఎంతైనా అవసరం. నేటి యువతలో అవి లోపించినాయి. దానికి కారణం నేటి యువతలో కొందరు ధూమపానం, మద్యపానము, మాదకద్రవ్యాల వంటి వాటిని అధికంగా వినియోగించడంతో పాటు తమ విలువైన సమయాన్ని సోషల్ మీడియా అంతర్జాలలో వృథా చేస్తున్నారు. ప్రపంచంలో యువశక్తి అధికంగా ఉన్న దేశాలు ఇండియా, చైనా, ఇండోనేషియా, యూ. ఎస్. ఏ. పాకిస్థాన్, నైజీరియా, బ్రెజిల్, బంగ్లాదేశ్. భారతదేశం కూడా అభివృద్ధి చెందిన దేశాల సరసన ఉండాలంటే అత్యధిక యువశక్తి ఉన్న భారతదేశంలో ప్రభుత్వాలు ఒక దశ, దిశ నిర్దేశించి యువశక్తిని వినియోగించుకోవాలి. అలాగే యువత కూడా ప్రపంచ స్థాయిలో ఉన్న యువతకు ధీటుగా మనదేశ యువత కూడా అన్ని ఉపాధి రంగాలలో పోటీ పడి నూతన సాంకేతికతతో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకున్నప్పుడే మన దేశం కూడా పురోగాభివృద్ధి చెందుతుందని అన్నారు,యువత విలువలతో కూడిన గుణాత్మకమైన విద్యను అభ్యసించడంతో పాటు దురలవాట్లకు దూరంగా ఉండట, శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా, ధ్యానం, ఆధ్యాత్మికతను అలవరచుకోవడం. పౌష్టికాహారం తీసుకొని యువత అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి చెంది దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేయాలి. దీనికి తల్లిదండ్రులు, పౌర సమాజం, అధ్యాపకులు, ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంలో విద్యార్థిని, విద్యార్థుల చేత చెడు అలవాట్లకు దూరంగా ఉంటామని, జాతీయ సమైక్యతను, సమగ్రతను కాపాడుతూ దేశ అభివృద్ధిలో పాలుపంచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మధుసూదన్ రావు, ప్రభాకర్, నర్సింహులు, విద్యార్థిని, విద్యార్థులు.ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు శివరామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రజలందరు అప్రమత్తం వుండాలి : వరంగల్ సీపీ



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్ :** రానున్న 72 గంటల్లో భారీ స్థాయిలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించారు. కావున వరంగల్ కమిషనర్ పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి పోవాలని.. అలాగే శిదిలావస్థలో వున్న భవనాలు, ఇండ్లల్లో నివసించే వారు సైతం సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని పోలీస్ కమిషనర్ సూచించారు. భారీ వర్షాల కారణంగా పోలీస్ కమిషనర్ ప్రజలకు పలు సూచనలు చేస్తూ అత్యవసరం ఉంటేనే బయటకు రావాలి,వెదర్ అప్డేట్స్ ఫాలో అవుతూ పనులు షెడ్యూల్ చేసుకోవాలని, వర్షంలో వాహనం పై ప్రయాణించే వారు వాహనాల కండీషన్ పరిశీలించుకోవాలని.వాహనదారులు నిదానంగా డ్రైవింగ్ చేయాల్సి వుంటుందని,అలాగేభారీ వర్షాలున్నప్పుడు బయటకు రావొద్దని, ముఖ్యముగా వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద నిలబడటం ప్రమాదకరమని,విద్యుత్ స్థంబాల దగ్గర్లో నిలబడటం, తాకడం చేయద్దని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఏదైనా విపత్కర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలను అప్రమత్తం చేశారు.

## హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు12( సమయం న్యూస్). :** కొత్తగూడెం లీగల్: హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధి తిరుమలకుంట నివాసి లింగాల జయలక్ష్మి తన ఫిర్యాదులో తన భర్త ఆర్.ఎం.పీ. డాక్టర్‌గా లింగాల చక్రధరరావు పని చేస్తున్నాడని, 2022 డిసెంబర్ 08న దురదపాడు (గ్రా) నుండి ఫోన్ వచ్చినదని, పేషెంట్ వైద్యం చేయడానికి వెళుతున్నానని తనకు వరుసకు కోడలైన దాసరి రమణకు చెప్పి బయటకు వెళ్లాడని తాను సాయంత్రం ఇంటికి రాగా చెప్పినది. ఆ రాత్రికి నేను ఫోన్ చేయగా నేను వచ్చేసరికి రాత్రి అవుతుంది మీరు తిని పడుకోండి అని చెప్పారని, ఆ తర్వాత కూడా రెండుసార్లు ఫోన్ చేస్తే తను ఎత్తలేదని, ఇంటికి కూడా రాలేదని. 2022 డిసెంబర్ 9న రెండు సార్లు కాల్ చేశాను, లిఫ్ట్ చేయలేదు. పక్కింటి పరికల చేను రామా నా భర్తకు కాల్ చేయగా ఎవరో లిఫ్ట్ చేసి, మందులు కొనడానికి భద్రాచలం వెళ్ళాడని చెప్పారు. నేను భయం వేసి నా కూతురు బండి ప్రభావతికి ఫోన్ చేయగా, నా వద్దకు వచ్చినది. వినాయకపురం లోని గుగ్లోత్ వెంకటేశ్వరరావు గారి జీడి మామిడి తోట ముందున్న పొలానికి వెళ్ళే దారిలో మృతదేహం ఉందని వార్త వాట్సాప్ గ్రూప్‌లో రావడంతో నా కుమారుడు విజయబాలు హైదరాబాద్ నుండి వాట్సాప్ ద్వారా నా కూతురికి చెప్పడంతో, నా కూతురు నాకు చెప్పకుండా ఆటోలో 11 గంటలకు మృతదేహం వద్దకు తీసుకెళ్లగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కుడి భుజం నుండి పదునైన ఆయుధంతో నరికి చంపిన గుర్తులు ఉన్నాయని, వారిపై తగిన చర్య తీసుకొమ్మని అప్పటి అశ్వారావుపేట సబ్‌ఇన్స్పెక్టర్ బి. రాజేష్ కుమార్‌కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు. తదుపరి నాగరాజు సర్కిల్ ఇన్స్పెక్టర్, బి. బాలకృష్ణ సర్కిల్ ఇన్స్పెక్టర్లు దర్యాప్తు అనంతరం కోర్టులో అశ్వారావుపేట మండలం తుమ్మలకుంట నివాసి షేక్ నసీర్ ఏ నజీర్ ఏ థంగ్లి అట్టి హత్య చేశాడని, అప్పటి ఇన్స్పెక్టర్ బి. బాలకృష్ణ కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టులో 22 మంది సాక్షుల విచారణ అనంతరం ఇరు పక్షాల వాద, ప్రతి వాదనలు విన్న తదుపరి షేక్ నజీర్‌పై హత్యా నేరము రుజువు కాగా జీవిత ఖైదు, రూ.1000/- జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్‌ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహించారు. అశ్వారావుపేట సబ్‌ఇన్స్పెక్టర్ వై. రాజు, కోర్టు నోడల్ ఆఫీసర్ డి. రాఘవయ్య, లైజన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు, (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి బి. నాగేశ్వరరావు లు సహకరించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

**సీ.పీతో కలిసి బ్లాక్ స్పాట్లను పరిశీలించిన కలెక్టర్**



**నిజామాబాద్, ఆగస్టు 12( సమయం న్యూస్). :** : రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి జిల్లా పరిధిలోని 63వ నెంబర్ జాతీయ రహదారిపై తరుచూ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మాక్లూర్ మండలం మానిక్ బండార్ చౌరస్తా వద్ద ప్రధాన రహదారిపై ఎక్కువగా ప్రమాదాలు జరిగేందుకు గల కారణాల గురించి జాతీయ రహదారుల సంస్థ, పోలీస్, రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్, రవాణా తదితర శాఖల అధికారులతో కలెక్టర్, సీ.పీలు చర్చించారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని రహదారులపై బ్లాక్ స్పాట్లుగా గుర్తించిన ప్రదేశాలలో ప్రమాదాలను నియంత్రించేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మూల మలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడం వంటి వాటిని సరి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్టీసీ బస్ డ్రైవర్లు సహా, ఇతర ప్రైవేట్ వాహనాల ఆపరేటర్లకు రోడ్డు భద్రతా ప్రమాణాలను విధిగా పాటించేలా ట్రాఫిక్ నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ఇతర పట్టణాల్లోనూ ముఖ్య కూడళ్లు, ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలు జరుగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బ్లాక్ స్పాట్లను పరిశీలించిన అధికారుల బృందంలో జాతీయ రహదారుల సంస్థ ఈ.ఈ ఎ.మలారెడ్డి , ప్రాజెక్టు డైరెక్టర్ అజయ్, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్ రావ్, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, హర్ష, 108 ఈఎంఆర్ఐ సంస్థ ప్రతినిధి రామలింగేశ్వర రెడ్డి తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి.**



వర్షాకాలంలో డెంగ్యూ, చికెన్ గున్యా ,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.

మంగళవారం పట్టణ కేంద్రంలోని ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పరిశీలించి, రికార్డులను తనిఖీ చేసి అక్కడ ఉన్న సిబ్బంది గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడిచిన నెలలలో డెంగ్యూ కేసులు, చికెన్ గునియా కేసుల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కింద ఎన్ని సబ్ సెంటర్లు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కింద 13 సబ్ సెంటర్ లు ఉన్నాయని సంబంధిత అధికారులు కలెక్టర్ కు తెలిపారు. క్రిటికల్ సబ్ సెంటర్లు ఎన్ని ఉన్నాయని అడగగా, క్రిటికల్ సబ్ సెంటర్లు మూడు ఉన్నాయి అవి క్రిస్టియన్ పల్లి, అప్పన్నపల్లి, ఏనుగొండ, సబ్ సెంటర్లో డెంగ్యూ, చికెన్ గునియా కేసులు ఎక్కువగా వచ్చాయని సంబంధిత అధికారులు తెలిపారు. కేసు వచ్చినా ఇంటికి వెళ్లి పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని వాళ్లకు అవగాహన కల్పించాలని. ఆ మూడు వార్డులలో శానిటేషన్ సిబ్బందిని పంపించి ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు ఫాగింగ్ మిషన్స్, హ్యాండ్ స్ప్రేర్, బ్యాటరీ ఆపరేటర్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజు విడిచి రోజు ఆ వార్డులలో స్ప్రే చేయాలని ఆదేశించారుప్రజల దగ్గరికి వెళ్ళనప్పుడు వాళ్లకు అవగాహన కల్పించాలని, నీళ్లు నిల్వ ఉండడం వలన లార్వా వృద్ధి చెంది డెంగ్యూ,ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని అని వాళ్లకు అర్థమయ్యే రీతిలో వివరించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఓపీ, మందుల స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఎప్పుడు రోగులకు అందుబాటులో ఉంటూ దవాఖాన ప్రాంగణమును పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ,మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు

# సదాశివపేట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**విధులకు హాజరు కాని డాక్టర్లపై కలెక్టర్ అసహనం వ్యక్తం**



**సంగారెడ్డి ఆగస్టు12( సమయం న్యూస్). :** సదాశివపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల నాణ్యత, రోగులకు అందిస్తున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు.

ఉదయం సమయంలో ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కలెక్టర్ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రవేశించి, అక్కడి పరిస్థితులను సమీక్షించారు. తనిఖీ సమయంలో ఉద్యోగుల హాజరు నమోదు రిజిస్టర్ పరిశీలించి, విధులకు హాజరు కాని కొంతమంది డాక్టర్లపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. విధుల్లో సమయానికి హాజరయ్యేలా సూచనలు చేశారు. వైద్య సిబ్బంది సమయానికి హాజరయ్యేలా బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మెడిసిన్ రిజిస్టర్ను పరిశీలించిన కలెక్టర్ , రోగులకు ఇవ్వాల్సిన మందుల చీటీని డాక్టర్లు పద్ధతి ప్రకారం కాకుండా తెల్ల కాగితంపై రాసి ఇస్తున్నారని గుర్తించారు. అలా రాయడం పారదర్శకత కాదని స్టాండర్డ్ ప్రిస్క్రిప్షన్ ప్యాడ్‌లను ఉపయోగించాలని వైద్యులకు సూచించారు. మందుల సరఫరా, స్టాక్ వివరాలు స్పష్టంగా నమోదు చేసి ఉండాలని ఆదేశించారు. అవసరమైన మందులు నిల్వలో ఉన్నాయా,రోగులకు అందించే ఔషధాల సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని,ఆదేశించారు . ఆసుపత్రి లో పేషెంట్లకు అందిస్తున్న భోజన మెనూ, వంట నాణ్యత, పరిశుభ్రతను ప్రత్యక్షంగా పరిశీలించారు చేశారు. ఆహారం రుచి, నాణ్యతను పరిశీలించి, భోజనం సమయానికి అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పేషెంట్లతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. మందులు సమయానికి అందుతున్నాయా, డాక్టర్లు, నర్సులు సరైన సమయానికి అందుబాటులో ఉన్నారా, శుభ్రత, ఆహారం వంటి అంశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతలో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిచేయాలని, నిరంతర శుభ్రత పాటించాలని సూచించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ ... జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు ప్రతి వైద్య సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడుతున్నందున, వారికీ అందిస్తున్న వైద్యసేవల నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా చూడాలని వైద్యులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి ,మండల పరిషత్ అధికారిణి లక్ష్మి , మునిసిపల్ కమిషనర్ ఉమ , వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నందిపేటలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- ఎంపీడీఓ, తహసీల్ కార్యాలయాల సందర్శన
- భూభారతి దరఖాస్తులపై రెవెన్యూ అధికారులతో సమీక్ష
- ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిపై ఆరా
- పీ.హెచ్.సీ, జెడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, ఎరువుల గోడౌన్, నర్సరీ, వెటర్నరీ హాస్పిటల్, ఫైర్ స్టేషన్ల తనిఖీ





**నిజామాబాద్, ఆగస్టు 12 ( సమయం న్యూస్). :** నందిపేట మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రైమరీ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సహకార సంఘం ఎరువుల గోడౌన్, పశు వైద్యశాల, నర్సరీ, ఫైర్ స్టేషన్లను కలెక్టర్ సందర్శించారు. పాఠశాలల్లో బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థుల హాజరును ఫేస్ రికగ్నేషన్ విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా చేపడుతున్నారా లేదా అని పరిశీలించారు. నూటికి నూరు శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరు అమలు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే, వెంట వెంటనే పరిష్కరించుకోవాలని అన్నారు. ఫేస్ రికగ్నేషన్ హాజరు సంపూర్ణంగా అమలు అయ్యేలా రోజువారీ పర్యవేక్షణ చేయాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేసిన కలెక్టర్, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పనులను పరిశీలించారు. టాయిలెట్స్, తాగునీటి వసతి వంటి సదుపాయాలు అవసరం అయిన పక్షంలో ప్రతిపాదనలు పంపాలని సూచించారు. అంతకు ముందు కలెక్టర్ నందిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీ.హెచ్.సీ ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను, అందుబాటులో ఉన్న ఔషధ నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. కాన్పులు చేసేందుకు వీలుగా అన్ని వసతులు అందుబాటులో ఉన్నందున గర్భిణీలు స్థానికంగానే సుఖ ప్రసవాలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ కు సూచించారు. హై రిస్క్ కేసులను సీ.హెచ్.సీలు, ఏరియా, జిల్లా ఆసుపత్రులకు రెఫర్ చేయాలని అన్నారు. డెలివరీల సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో ఎక్కడ కూడా మాతాశిశు మరణాలు చోటుచేసుకోకుండా ముందస్తుగానే క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. అన్ని స్కానింగ్ సెంటర్ల పనితీరుపై కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని, ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గమనిస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని, అలాంటి సెంటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యాక్సినేషన్ వంద శాతం జరగాలని, డెంగ్యూ, మలేరియా, అతిసారం, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ పక్కాగా అమలు కావాలని, గ్రామాలలో ఆరోగ్య శిబిరాలను విరివిగా నిర్వహించాలని సూచించారు. ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, ఎరువుల నిల్వలను పరిశీలించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని, స్టాక్ కొంత మిగిలి ఉన్నప్పుడే, ఇండెంట్ పెట్టి కొత్త స్టాక్ తెప్పించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాంబాబును, ఎరువుల గోడౌన్ నిర్వాహకుడు ఎం.కార్తిక్ ను ఆదేశించారు. పశు వైద్యశాలను సందర్శించిన కలెక్టర్, పశువులకు వ్యాధి నిరోధక టీకాలు, కృత్రిమ గర్భధారణ వంటి సేవలు అందిస్తున్నారా, సబ్సిడీపై పశుగ్రాసం విత్తనాల పంపిణీ చేస్తున్నారా అని ఆరా తీశారు. వెటర్నరీ హాస్పిటల్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాల గురించి పశు వైద్యాధికారి డాక్టర్ నితీశ్ వర్మ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనతరం కలెక్టర్ ఫైర్ స్టేషన్ ను సందర్శించి, విపత్తులు, అతివృష్టి సంభవించిన సమయాలలో సత్వరమే స్పందించి సహాయక చర్యలు చేపట్టేలా సన్నద్ధమై ఉండాలని ఫైర్ స్టేషన్ ఆఫీసర్ నర్సింగ్ రావును ఆదేశించారు. నూతనంగా నిర్మాణం అవుతున్న ఫైర్ స్టేషన్ భవనం తుది దశ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని సూచించారు. అక్కడి నుండి నర్సరీని సందర్శించిన కలెక్టర్, మొక్కలు ఆరోగ్యంగా ఉండడాన్ని గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. నర్సరీలో మిగిలి ఉన్న వివిధ రకాల మొక్కలను వేగంగా పంపిణీ చేస్తూ, వాటిని నాటి సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ రావును ఆదేశించారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని తహసిల్దార్ సంతోష్ ను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఎంపీడీఓ శ్రీనివాస్ రావు ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతి గురించి ఆరా తీశారు. ఈ నెల 13న చేపట్టనున్న మార్కింగ్ మహా మేళాలో లబ్దిదారులు అందరూ మార్కింగ్ పూర్తి చేసుకునేలా చూడాలన్నారు. గ్రౌండింగ్ అయిన అనంతరం ఇళ్ళ నిర్మాణ పనులు చేపట్టి వేగంగా పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు.

# భారీ వర్ష సూచన కలెక్టర్

- జిల్లాలో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం, పశు సంపద నష్టం జరగవద్దు కలెక్టర్
- రాబోవు 72 గంటల్లో అధిక వర్షాలు పడే అవకాశం ఉంది అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ప్రభుత్వ ఉద్యోగుల కు సెలవులు రద్దు
- ప్రజలందరూ సురక్షితంగా ఉండాలి
- వర్షాల నేపథ్యంలో జాగ్రత్త లు పాటించండి
- కంట్రోల్ రూమ్ నెంబర్ 9391942254 సమాచారం
- ఇబ్బందులు ఎదురైతే ఫోన్ చేయండి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ఆగస్టు12( సమయం న్యూస్). :** జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో... అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు లికలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్‌కు 9391942254 సమాచారం అందించాలాని కలెక్టర్ తెలిపారు అధిక వర్షాలపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూరానున్న 72 గంటల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వీడియో కాన్ఫరెన్స్లో తగు ఆదేశాలు జారీ చేసిన మేరకు అధిక వర్షాలు వల్ల జిల్లాలో ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణనష్టం పశు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు పలు సూచనలు చేశారు. రాబోవు రెండు రోజులు 13,14,15 మూడు రోజులు అధికారులకు సిబ్బందికి సెలవులు రద్దు చేస్తున్నట్లు చెప్పారు అందరూ అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాలో11 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని లో లెవెల్ కాజ్ వేలు బ్రిడ్జిలు వరద ప్రవాహ తాకిడితో ఉన్నట్లయితే రవాణా పునరుద్ధరించడంలో భాగంగా సంబంధిత శాఖ అధికారులు డైవర్షన్ కల్పించాలన్నారు. ఆ ప్రాంతాలకు వెళ్లి ప్రజలు ఇబ్బందులు పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు దూప్ సింగ్ తండా పంచాయతీ సెక్రెటరీ అదే ప్రాంతంలో అందుబాటులో డిపిఓను ఆదేశించారు.

పంచాయతీ, రెవిన్యూ, పోలీస్ శాఖల సమన్వయం చాలా అవసరం అన్నారు ముఖ్యంగా జిల్లాలో పురాతన ఇండ్లలో నివసించే వారిని గుర్తించి ఆ ప్రాంతాల వారిని వేరే ప్రాంతానికి తరలించాలన్నారు. పశుసంవర్ధక శాఖ పరిధిలో పురాతన కోళ్ల ఫారాలు, గోడలు కూలిపోయే ప్రమాదం ఉంది కాబట్టితగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు .డ్రింకింగ్ వాటర్ ఎలక్ట్రిసిటీ ఈ అంశాలపై సమస్యలను తక్షణం పునరుద్ధరించాలని చెప్పారు. చెరువులోచెరువుల్లో ఈతలకు ఎవరు వెళ్లకుండా చూడాలన్నారు.విద్యాశాఖ తరపున పురాతన పాఠశాలలో పడిపోయే ప్రమాదం ఉన్నవాటిపై విద్యార్థులను రక్షించే క్రమంలో పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు

వాతావరణ ప్రతికూల పరిస్థితులకు అనుగుణంగా అవసరమైతే ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ప్రకటించుకునే ఉందన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఫీవర్ సర్వే పటిష్టంగా నిర్వహించాలని వర్షాలు తగ్గిన అనంతరం డెంగ్యూ మలేరియా టెస్టులు అధిక మొత్తంలో చేసి ఆరోగ్య పరిరక్షణపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జై చంద్రారెడ్డి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కెప్టెన్‌గా తొలి ఐసీసీ అవార్డు..




## నాలుగోసారి 'ప్లేయర్ ఆఫ్ ది మంత్'గా గిల్..!

ఇంగ్లండ్ పర్యటనలో దంచికొట్టిన శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా తొలి ఐసీసీ అవార్డు అందుకున్నాడు. అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో సారథిగా జట్టును ముందుండి నడిపించిన గిల్.. ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్'గా ఎంపికయ్యాడు. జూలై నెలకుగానూ అతడు ఈ అవార్డును కైవసం చేసుకున్నాడు.

ఇంగ్లండ్ గడ్డపై పరుగలు వరద పారించిన అతడు ఆ జట్టు నాయకుడు బెన్ స్టోక్స్, దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ వియాన్ మల్డర్ కంటే అత్యధిక ఓట్లతో విజేతగా నిలిచాడు. విశేషం ఏంటంటే.. గిల ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు గెలుపొందం ఇది నాలుగోసారి. పురుషుల క్రికెట్‌లో మరెవరూ ఇన్నిసార్లు ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు అందుకోలేదు.

**ఈ అవార్డు ఎంతో ప్రత్యేకం**

'జూలై నెలకు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు ఎంపికవ్వడం గొప్పగా అనిపిస్తోంది. టెస్టు కెప్టెన్‌గా అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన చేసినందుకు ఈ అవార్డు రావడం ఎంతో ప్రత్యేకంగా అనిపిస్తోంది. ఇంగ్లండ్ పర్యటనలో బర్మింగ్‌హామ్‌లో సాధించిన ద్విశతకాన్ని నేను కలకాలం గుర్తించుకుంటాను' అని గిల్ వెల్లడించాడు. సీనియర్ల గైర్హాజరీలో టెస్టు జట్టు పగ్గాలు అందుకున్న గిల్ తొలి సిరీస్‌లోనూ తన తడాఖా చూపించాడు. ఒక డబుల్ సెంచరీ, రెండు సెంచరీలతో కలిపి 754 పరుగులతో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు గెలుపొందాడీ స్టార్ ప్లేయర్.

**2023 జనవరిలో**

గత రెండేళ్ల నుంచి భీకర ఫామ్‌లో ఉన్న గిల్.. తొలిసారి 2023 జనవరిలో ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు గెలిచాడు. అదే ఏడాది సెప్టెంబర్‌లోనూ తన బ్యాట్ పవర్ చూపించిన ఈ యువకెరటం మరోసారి విజేతగా నిలిచాడు. 2025 ఫిబ్రవరిలోనూ నామినేట్ అయిన గిల్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు తన్నుకుపోయాడు. తొలి మూడు పర్యాయాలు పరిమిత ఓవర్ల క్రికెట్‌లో విజేతగా అవతరించిన ఈ డాషింగ్ బ్యాటర్.. ఈసారి టెస్టు క్రికెట్‌లోనూ తనకు తిరుగులేదని చాటాడు.

## త్వరలో సల్మాన్ కొత్త ఐపీఎల్ టీమ్



క్రికెట్, బాలీవుడ్ మధ్య చాలా కాలం నుంచి మంచి అనుబంధం ఉంది. ఐపీఎల్ దీనిని మరింత బలోపేతం చేసింది. బాలీవుడ్ స్టార్స్ అయిన షారుఖ్ ఖాన్, ప్రీతి జింటా చాలా కాలం నుంచి ఐపీఎల్ ఫ్రాంచైజీలైన కేకేఆర్, పంజాబ్ కింగ్స్‌కు యజమానులుగా ఉన్నారు. ఒకానొక సమయంలో శిల్పా శెట్టి కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టుకు భాగస్వామిగా ఉన్నారు. అయితే, ఇటీవల సల్మాన్ ఖాన్‌ను కూడా ఐపీఎల్‌లో టీమ్ ఎందుకు కొనకూడదు అని అడిగితే, ఆయన ఇచ్చిన సమాధానం ఆశ్చర్యపరిచింది. ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో సల్మాన్ ఖాన్‌ను మీరు ఎప్పుడైనా ఐపీఎల్‌లో టీమ్ కొనాలనుకుంటున్నారా? అని అడిగారు. దీనికి సల్మాన్ స్పందిస్తూ.. ఐపీఎల్‌కు ఇప్పుడు మేము చాలా ముసలివాళ్లం అయ్యామని నవ్వుతూ సమాధానం చెప్పారు. కాగా, ఈ సంవత్సరం సల్మాన్ ఖాన్ ఐఎస్‌పీఎల్ (ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్) లో ఢిల్లీ ఫ్రాంచైజీకి యజమానిగా మారారు. ఐపీఎల్ మొదటి సీజన్ అయిన 2008లోనే తాను ఒక జట్టుకు యజమానిగా మారే అవకాశం వచ్చిందని సల్మాన్ ఖాన్ వెల్లడించారు. కానీ, ఆ ఆఫర్‌ను తిరస్కరించినట్లు తెలిపారు. ఆ సమయంలోనే నాకు ఐపీఎల్ ఆఫర్ వచ్చింది. కానీ నేను తీసుకోలేదు. దీని గురించి నేను ఇప్పుడు బాధపడటం లేదు, సంతోషంగా ఉన్నానని సల్మాన్ ఖాన్ అన్నారు. షారుఖ్ ఖాన్ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఫ్రాంచైజీలో 55 శాతం వాటాలు కలిగి ఉన్నారు. మిగిలిన 45 శాతం వాటాలు జూహీ చావ్లా భర్త జై మెహతాకు చెందిన మెహతా గ్రూప్ వద్ద ఉన్నాయి. ప్రీతి జింటా 2008 నుంచి పంజాబ్ కింగ్స్ జట్టుకు భాగస్వామిగా ఉన్నారు. ఆమెకు ఆ జట్టులో 23 శాతం వాటాలు ఉన్నాయి. శిల్పా శెట్టి, ఆమె భర్త రాజ్ కుంద్రా 2009లో రాజస్థాన్ రాయల్స్‌లో 11.9 శాతం వాటాలు కొనుగోలు చేశారు. ఈ వాటాలు 2015 వరకు వారి దగ్గరే ఉన్నాయి. అక్షయ్ కుమార్ ఏ జట్టుకు యజమాని కానప్పటికీ, చాలా ఏళ్ల క్రితం ఢిల్లీ డేర్‌డెవిల్స్‌తో (ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్) మూడు సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకున్నారు. నష్టాలను తగ్గించుకోవడానికి ఢిల్లీ ఈ ఒప్పందం చేసుకుంది.

## ఆసియాకప్‌కు సిద్ధమవుతున్న బుమ్రా !

ఆసియాకప్ 2025 టోర్నీకి ముందు టీమిండియా అభిమానులకు గుడ్ న్యూస్. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఇంగ్లండ్ పర్యటనలో మూడు మ్యాచ్‌లే ఆడిన టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా.. ఆసియా కప్ 2025 టోర్నీ ఆడనున్నాడు. పనిభారం కారణంగా ఈ టోర్నీకి బుమ్రా దూరంగా ఉంటాడని ప్రచారం జరిగింది. కానీ తాజా సమాచారం ప్రకారం ఆసియాకప్ ఆడేందుకు బుమ్రా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బుమ్రా.. ఆసియా కప్ ఆడితే వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్ నుంచి అతనికి విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ నుంచి భారత క్రికెటర్ల ఫిట్‌నెస్ రిపోర్ట్స్ అందిన తర్వాత అజిత్ అగార్కర్ సారథ్యంలోని భారత సెలెక్షన్ కమిటీ ఆగస్ట్ 19, 20వ తేదీల్లో సమావేశం కానుంది. టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. హెర్నియా సర్జరీ నుంచి కోలుకొని ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాడు.




ఇంగ్లండ్ పర్యటనలో దుమ్మురేపిన శుభ్‌మన్ గిల్ ఆసియా కప్‌తో టీ20 ఫార్మాట్‌లోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా స్వీకరించే అవకాశం ఉంది. ఇంగ్లండ్‌తో జరిగిన టీమిండియా ఆఖరి టీ20 సిరీస్‌కు గిల్ దూరంగా ఉన్నాడు. ఆ సిరీస్‌లో అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యాలతో కూడిన బ్యాటింగ్ లైనప్‌నే ఆసియాకప్‌లో కొనసాగించే అవకాశం ఉంది. కీపర్‌గా బ్యాటర్‌గా సంజూ శాంసన్ సత్తా చాటాడు. అతనికి బ్యాకప్‌గా జితేశ్ శర్మ లేదా ధ్రువ్ జురెల్‌కు అవకాశం లభించనుంది. ఎక్కువ ప్రత్యామ్నాయాలు ఉండటంతో జట్టు ఎంపిక సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది. జస్‌ప్రీత్ బుమ్రా రాకతో సిరాజ్‌కు రెస్ట్ ఇవ్వనున్నారు. రెండో పేసర్‌గా అర్ష్‌దీప్ సింగ్ ఆడనుండగా.. మూడో పేసర్‌గా ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణాల మధ్య పోటీ నెలకొంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో 25 వికెట్లు తీసిన ప్రసిధ్ కృష్ణవైపు సెలెక్టర్లు మొగ్గు చూపవచ్చు. స్పిన్ ఆల్‌రౌండర్ల కోటాలో అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ ఆడనుండగా.. స్పెషలిస్ట్ స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ ఆడనున్నారు. వన్డేల్లో కీపర్‌గా కొనసాగుతున్న కేఎల్ రాహుల్ రీఎంట్రీ ఇవ్వడం కూడా కష్టమే. జస్‌ప్రీత్ బుమ్రా రాకతో టీమిండియా బౌలింగ్ బలం పెరగనుంది. బుమ్రా వేసే నాలుగు ఓవర్లు జట్టుకు కీలకం కానున్నాయి. పొట్టి ఫార్మాట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా చివరిసారిగా టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో బుమ్రా(2/18) తన ప్రదర్శనతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఐపీఎల్‌లోనూ బుమ్రా మెరుగైన ప్రదర్శనే చేశాడు.

## పరాగ్ కారణంగానే రాజస్థాన్ నుంచి వెళ్లిపోతున్నాడా




రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ తనను జట్టు నుంచి వదిలేయాలని మేనేజ్‌మెంట్‌కు విజ్ఞప్తి చేశాడంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ వ్యవహారంపై రాజస్థాన్ ఫ్రాంచైజీ నుంచి ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. కానీ, తాజాగా దీనిపై చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ఆటగాడు సుబ్రహ్మణ్యం బద్రినాథ్ స్పందించాడు. జట్టును వీడాలన్న శాంసన్ నిర్ణయానికి, రాజస్థాన్ యంగ్ ప్లేయర్ రియాన్ పరాగ్ కారణం అని ఆరోపించాడు. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ బద్రినాథ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. రాజస్థాన్ రాయల్స్ జట్టులో 23ఏళ్ల రియాన్ పరాగ్ ప్రభావం పెరుగుతుందని బద్రినాథ్ అన్నాడు. 2025 ఐపీఎల్‌లో తొలి మూడు మ్యాచ్‌లకు పరాగ్ రాజస్థాన్‌ను కెప్టెన్‌గా వ్యవహరించాడని, అంతేకాకుండా లీగ్ మధ్యలో శాంసన్ గాయపడి బెంచ్‌కు పరిమితమైనప్పుడు కూడా అతడే సారథిగా ఉన్నాడని గుర్తుచేశాడు. దీంతో ఫ్రాంచైజీ మేనేజ్‌మెంట్ పరాగ్‌ను కెప్టెన్‌గా పరిగణించడం వల్లే శాంసన్ రాజస్థాన్‌ను వీడాలనుకుంటున్నాడేమోనని బద్రినాథ్ అభిప్రాయపడ్డాడు. "శాంసన్ రాజస్థాన్‌ను విడిచి వెళ్లిపోవాలనుకోవడానికి పరాగ్ కారణం అని నాకు అనిపిస్తుంది. మేనేజ్‌మెంట్ పరాగ్‌ను కెప్టెన్‌గా పరిగణిస్తే, శాంసన్ లాంటి ఆటగాడు ఇంకా అక్కడ ఎందుకు ఉంటాడు" అని బద్రినాథ్ అన్నాడు. అలాగే శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు వెళ్తాడన్న ప్రచారంపై కూడా మాట్లాడాడు. ఒకవేళ శాంసన్ సీఎస్కే జట్టులోకి వెళ్తే, తుది జట్టు ఎంపిక మరింత కష్టంగా ఉంటుంది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, ఆయూశ్ మాత్రే, డివాల్డ్ బ్రెవిస్ లాంటి నాణ్యమైన ప్లేయర్లు ఉండగా, శాంసన్?ను టాప్?లో ఆడించడం సవాలే అని అన్నాడు. "ఒకవేళ శాంసన్ చెన్నైలోకి వస్తే, అతడు ఎమ్ఎస్ ధోనీకి రిప్లేస్‌మెంట్ కావొచ్చు. శాంసన్ టాప్ మూడు లేదా నాలుగు స్థానాల్లో వచ్చే బ్యాటర్. అంతేకాని అతడు మిడిలార్డర్‌లో ఐదు లేదా ఆరు అంతకంటే కింది స్థానాల్లో సెట్ అవ్వడు. కానీ, చెన్నై టాపార్డర్‌లో ఇప్పటికే గైక్వాడ్, మాత్రే, బ్రెవిస్‌తో బలంగా ఉంది. అయితే శాంసన్ చెన్నైలోకి రాడని నేనైతే కచ్చితంగా చెప్పలేను. కానీ, సీఎస్కేలోకి వస్తే మాత్రం అతడిని మేనేజ్?మెంట్ ఏ స్థానంలో బ్యాటింగ్‌కు పంపుతుందనేది ఆసక్తికరం" అని బద్రినాథ్ అన్నాడు. సంజు శాంసన్ 2013 ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. ప్రారంభంలో రెండేళ్లు రాజస్థాన్ రాయల్స్ జట్టుకే ఆడాడు. తర్వాత రెండు సీజన్లలో పాటు దిల్లీ డేర్‌డెవిల్స్ (ప్రస్తుతం దిల్లీ క్యాపిటల్స్) జట్టులో ఉన్నాడు. ఆ తర్వాత 2018లో తిరిగి మళ్లీ రాజస్థాన్?కు రిటర్న్ వచ్చాడు. 2021లో ఫ్రాంచైజీ అతడిని జట్టుకు సారథిగానూ నియమించింది. 2022లో శాంసన్ కెప్టెన్సీలో రాజస్థాన్ ఫైనల్ దాకా చేరింది. కానీ ఆ ఫైనల్‌లో గుజరాత్ టైటాన్స్? చేతిలో ఓటమిపాలై, రన్నరప్?తో సరిపెట్టుకుంది. ఇక 2024, 2025 సీజన్లలోనూ రాజస్థాన్? జట్టులోనే ఉన్న శాంసన్ పెద్దగా రాణించలేదు. కాగా, ఓవరాల్‌గా శాంసన్ 149 మ్యాచ్‌ల్లో ఆడాడు. 30.75 యావరేజ్?తో ఇప్పటిదాకా 4704 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు, 27 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

అత్యుత్తమంగా పర్ఫార్మెన్స్ ఇస్తుంతన్నంత వరకు

## రోహిత్, విరాట్‌లకు ఢోకా లేదు

**టీమ్ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్**






టీమ్ఇండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే కెరీర్ ఫ్యూచర్? గురించి కొన్ని రోజులుగా తీవ్ర చర్చ జరుగుతోంది. అయితే ఈ ఇద్దరూ 2027 వరల్డ్‌కప్‌లో ఆడాలనుకుంటున్నప్పటికీ, దీనిపై బీసీసీఐ సుముఖంగా లేదని వార్తలు వస్తున్నాయి. 2025 అక్టోబర్‌లో జరగనున్న ఆస్ట్రేలియా సిరీసే ఆఖరిదని ప్రచారం కూడా జరుగుతోంది. అయితే హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తాజా కామెంట్స్ ఆసక్తి రేపుతున్నాయి. రోహిత్, విరాట్ వన్డే ఫ్యూచర్‌పై విలేకరులు అడిగిన ప్రశ్నకు గౌతమ్ గంభీర్ నేరుగా కాకపోయినా, పరోక్షంగా సమాధానమిచ్చాడు. 2027 వన్డే వరల్డ్‌కప్‌కు ఇంకా చాలా సమయం ఉందని, ఈ మెగా టోర్నీకంటే ముందు 2026 టీ20 ప్రపంచకప్ ఉంటుందని చెప్పాడు. ప్రస్తుతం తమ ముందున్న లక్ష్యం కూడా అదేనన్నాడు. అయితే ఫామ్‌లో ఉండి, వీలైనన్ని ఎక్కువ పరుగులు చేసినంత వరకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకు ఎలాంటి ఢోకా ఉండదని తెలుస్తోంది. "వన్డే వరల్డ్ కప్ కంటే ముందు టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఇది చాలా పెద్ద టోర్నమెంట్. కాబట్టి ప్రస్తుతం మా దృష్టి మొత్తం దానిపైనే ఉంది. 2027లో జరగనున్న వన్డే వరల్డ్ కప్‌కు ఇంకా రెండున్నరేళ్ల టైమ్ ఉంది. అయితే అత్యుత్తమంగా పర్ఫార్మెన్స్ ఇస్తుంతన్నంత వరకు వయసు అనేది ఓ సంఖ్య మాత్రమే అని నేను ఎప్పుడూ చెబుతుంటా" అని గంభీర్ అన్నాడు. కాగా, ఈ ఏడాది ముగిసేలోపు టీమ్ఇండియా ఆరు వన్డే మ్యాచ్‌లు ఆడనుంది. అక్టోబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత నవంబర్‌లో సౌతాఫ్రికాతోనూ మూడు వన్డేల సిరీస్‌లో పాల్గొననుంది. ఇలా టీమ్ఇండియాకు 2025లో మొత్తం ఆరు వన్డే మ్యాచ్‌లు ఉన్నాయి. ఈ సిరీస్‌ల్లో రోహిత్, విరాట్ దాదాపు బరిలోకి దిగడం ఖాయమే. అయితే ఈ సిరీస్‌ల్లో ప్రదర్శన ఆధారంగానే రోహిత్, విరాట్ ఫ్యూచర్ ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు.

## చరిత్ర సృష్టించిన జూనియర్ ఏబీడీ!



సౌతాఫ్రికా యువ క్రికెటర్ డెవాల్డ్ బ్రెవిస్ చరిత్ర సృష్టించాడు. టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా సెంచరీ సాధించిన రెండో సౌతాఫ్రికా బ్యాటర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో మంగళవారం జరిగిన రెండో టీ20లో 41 బంతుల్లో సెంచరీ సాధించడం ద్వారా డెవాల్డ్ బ్రెవిస్ ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలో అతను న్యూజిలాండ్ బ్యాటర్ మార్టిన్ గప్టిల్ పేరిట ఉన్న ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డ్‌ను అధిగమించాడు. గప్టిల్ ఆస్ట్రేలియాపై 49 బంతుల్లోనే శతకం సాధించాడు. సౌతాఫ్రికా తరఫున అత్యంత వేగంగా శతకాలు నమోదు చేసిన బ్యాటర్ల జాబితాలో డెవాల్డ్ బ్రెవిస్ రెండో స్థానంలో నిలిచాడు. అతనికి కన్నా ముందు డేవిడ్ మిల్లర్ ఉన్నాడు. 2017లో బంగ్లాదేశ్‌పై అతను 35 బంతుల్లోనే శతకం సాధించాడు. డేవిడ్ మిల్లర్, డెవాల్డ్ బ్రెవిస్ తర్వాత క్వింటన్ డికాక్(43 బంతుల్లో), రిచర్డ్ లెవెల్(45 బంతుల్లో), ఫాఫ్ డుప్లెసిస్(46 బంతుల్లో) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. టీ20 ఫార్మాట్‌లో సెంచరీ బాదిన సౌతాఫ్రికా యంగెస్ట్ బ్యాటర్‌గా నిలిచాడు. అతను 22 ఏళ్ల 105 రోజుల వయసులో ఈ రికార్డ్ సాధించాడు. బ్రెవిస్ కన్నా ముందు రిచర్డ్ లెవి 24 ఏళ్ల 36 రోజుల వయసులో సెంచరీ సాధించాడు. 2012లో న్యూజిలాండ్‌పై అతను శతకం సాధించాడు. జూనియర్ ఏబీడీగా అభిమానుల ప్రేమను పొందిన డెవాల్డ్ బ్రెవిస్.. 56 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్లతో 125 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆసీస్ బౌలర్లను ఊచకోత కోసాడు. దాంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 218 పరుగుల భారీ స్కోర్ చేసింది. అతనికి తోడుగా ట్రిస్టన్ స్టబ్స్(22 బంతుల్లో 3 ఫోర్లతో 31) మాత్రమే రాణించాడు. ఆస్ట్రేలియా బౌలరర్లలో గ్లేన్ మ్యాక్స్‌వెల్(2/44), బెన్ ద్వార్షుయిస్(2/24) రెండేసి వికెట్లు తీయగా.. జోష్ హజెల్ వుడ్, ఆడమ్ జంపా చెరో వికెట్ పడగొట్టారు.




# విడుదలకు ముందే కూలీ కలెక్షన్ల రికార్డు




రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో విడుదలవుతున్న చిత్రం 'కూలీ' విడుదలకు ముందే రికార్డులను సొంతం చేసుకుంది. తాజాగా ప్రీ బుకింగ్స్ ఓపెన్ చేయడంతో టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. దీంతో ఓవర్సీస్‌లో రికార్డు నమోదైంది. విడుదలకు రెండు రోజుల ముందే 'కూలీ' రెండు మిలియన్ల క్లబ్‌లో చేరిపోయింది. ప్రీమియర్స్‌లోనే ఈ స్థాయిలో వసూళ్లు సాధించిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. 2016లో రజనీకాంత్ నటించిన 'కబాలి' నార్త్ అమెరికాలో విడుదలకు ముందే 60 వేల డాలర్లు వసూళ్లు చేసిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇప్పుడు మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత ఆయన రికార్డును ఆయనే బ్రేక్ చేశారు. సూపర్‌స్టార్ రికార్డును బ్రేక్ చేయడం మళ్లీ ఆయనకే సాధ్యమని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'కూలీ' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, శ్రుతిహాసన్, సత్యరాజ్, సౌబిన్‌షాహిర్, మహేంద్రన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించారు. తాజాగా విడుదల చేసిన పాటలు, ‐ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. 'కూలీ'తో లోకేశ్ మరో సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించాడంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

## విదేశాల్లో స్పిరిట్ తొలి షెడ్యూల్

కథానాయకుడు ప్రభాస్.. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కలయికలో 'స్పిరిట్' పేరుతో బహుభాషా చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. త్రిప్తి దిమ్రీ కథానాయిక. ఈ సినిమా సెప్టెంబరు నెలాఖరున పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. అయితే తొలి షెడ్యూల్ మాత్రం విదేశాల్లో మొదలు కానుందని సమాచారం. దీనికోసం సందీప్ ఇప్పటికే మెక్సికో, ఇండోనేషియా, మలేషియా, బ్యాంకాక్ తదితర దేశాల్లో లొకేషన్లు రెక్కీ చేసి పెట్టుకున్నారు. సినిమాలోని కీలక షెడ్యూల్స్‌ను అక్కడే ప్లాన్ చేస్తున్నట్లు‐ తెలిసింది. ప్రభాస్ నవంబరు నాటికి సెట్లోకి అడుగు పెట్టే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆయన ఈ భారీ యాక్షన్ ఎంటర్‐టైనర్‌లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. సంగీత దర్శకుడు హర్ష వర్ధన్ రామేశ్వర్ ఈ చిత్ర పాటల్ని ఇప్పటికే సిద్ధం చేసినట్లు‐ తెలిసింది.

## కేరళ కుట్టిగా జాన్వీ పరమ్ సుందరి



సిద్ధార్థ్ మల్హోత్రా , జాన్వీ కపూర్ జంటగా తెరకెక్కిన సినిమా 'పరమ్ సుందరి' తుషార్ జలోటా దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఇందులో.. సౌత్ ఇండియన్ టాప్ హీరోలు రజనీకాంత్, మోహన్‌లాల్, అల్లు అర్జున్‌లాంటి వారిని ఇమిటేట్ చేసి జాన్వీ అలరించారు. కేరళ అమ్మాయిగా జాన్వీ, దిల్లీ అబ్బాయిగా సిద్ధార్థ్ సందడి చేశారు.




## రావు బహదూర్‌గా సత్యదేవ్

'కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో స్టార్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు వెంకటేశ్ మహా చాలా రోజుల తర్వాత తన కొత్త సినిమాను ప్రారంభించాడు. వెంకటేశ్ మహా దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రావుబహదూర్. ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ‐టైటిల్‌తో పాటు‐ ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఇందులో సత్యదేవ్ రావు బహదుర్ అనే జమీందార్ పాత్రలో కనిపించబోతున్నట్లు‐ తెలుస్తుంది. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్‐టైనమెంట్స్ బ్యానర్లపై అనురాగ్ రెడ్డి, చింత గోపాలకృష్ణ రెడ్డి, శరత్ చంద్ర నిర్మించబోతున్నారు. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. సత్యదేవ్ వృద్ధుడి పాత్రలో ఉండగా.. అతడి చుట్టు‐ చిన్నపిల్లలు ఉండడం చూడవచ్చు. ఈ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు‐ చిత్రబృందం ప్రకటించింది.



## టిల్లు స్క్వేర్.. ముందు ఫిక్స్ అయ్యే అలా చేశా..!


ఒకే హీరోయిన్ రెండు వెర్షన్ లా చూడాల్సి వస్తే అది అనుపమ పరమేశ్వరన్ అనేలా చేసుకుంది అమ్మడు. అఆ, ప్రేమమ్ సినిమాలతో తెలుగు తెరకు పరిచయమైన అనుపమ తెలుగులో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. యువ హీరోల నుంచి టైర్ 2 హీరోల దాకా అనుపమ జత కడుతూ వచ్చింది. అమ్మడు ఇచ్చిన పాత్రలకు న్యాయం చేస్తూ మెప్పిస్తూ వచ్చింది. ఐతే ఎందుకో అమ్మడు ఆశించిన స్థాయి పాపులారిటీ తెచ్చుకోలేదు. అంతకుముందు అనుపమ గ్లామర్ షోకి దూరంగా మంచి రోల్స్ చేస్తూ వచ్చింది. ఐతే స్లిం అయ్యాక అనుపమ పూర్తిగా మారిపోయింది. ఆమె గ్లామర్ షోతో ఫోటో షూట్స్ చేయడమే కాదు టిల్లు స్క్వేర్ లో తన లిప్ లాక్, స్కిన్ షోతో షాక్ ఇచ్చింది. టిల్లు స్క్వేర్ లో అనుపమని అలా చూసిన వాళ్లు షాక్ అయ్యారు. ఐతే టిల్లు స్క్వేర్ సినిమా గురించి తన మనసులో ఉన్న మాటని బయట పెట్టింది అనుపమ పరమేశ్వరన్. నా ఫ్యాన్స్ కి ఆ రోల్ నచ్చలేదని తెలుసు. నేను కూడా ఆ సినిమా చేయడానికి చాలా టైం తీసుకున్నా.. చెయ్యాలా వద్దా అని ఆలోచించా.. కానీ చేసినా తప్పేముంది అనిపించింది. ఐతే డెసిషన్ తీసుకున్నా కూడా అలా చేయడం కాస్త కష్టమైంది. అందుకే ఆ సినిమాలో 100 శాతం కాన్ ఫిడెంట్ గా చేయలేదని అంటుంది అనుపమ.




## సతీలీలావతి చిత్రం పెళ్లిపాట విడుదల

లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి'కి తాతినేని సత్య దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సినిమా నుంచి పెళ్లిపాటను టీమ్ విడుదల చేసింది. 'ఓరి పిల్లా..చిత్తూరు పిల్లా..' అంటూ సాగే ఈ పాటకు వనమాలి లిరిక్స్ అందించగా.. నూతన్ మోహన్, కృష్ణ తేజస్వీ ఆలపించారు. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.

## వార్-2 లో బాబీ డియోల్ రోల్?



ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కీలక పాత్రల్లో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'వార్2' కియారా అడ్వాణీ కథానాయిక. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. ఆగస్టు 14న ఈ మూవీ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ సినిమాలో కనిపించనున్నట్లు‐ సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా ‐ల్గ÷కె‐మాక్స్‌లో బాబీ అతిథి పాత్రలో మెరుస్తారని సమాచారం. ఇటీ‐వల జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో ఎన్నో సర్‌ప్రైజ్‌లు ఉన్నాయని వాటిని ఎవరూ రివీల్ చేయొద్దని కోరారు. దీంతో ఆ సర్‌ప్రైజ్ ఈ పాత్రే కావొచ్చని అభిమానులు భావిస్తున్నారు. యానిమల్'తో మంచి విజయాన్ని అందుకుని అందరి ప్రశంసలు సొంతం చేసుకున్నారు బాబీ దేవోల్.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సినిమా విజయంలో స్క్రిప్ట్ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. సూర్య హీరోగా వచ్చిన 'కంగువా'లో ఆయన ప్రతి నాయకుడిగా కనిపించారు. అయితే ఆ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకాదరణ సొంతం చేసుకోకపోవడంపై ఆయన స్పందించారు. స్క్రిప్ట్ సరిగా లేకపోతే ఏ సినిమా కూడా ఆడదని అన్నారు. సూర్య చాలా గొప్ప నటు‐డు. 'కంగువా' మంచి విజయం సాధిస్తుందని అందరం అనుకున్నాం. కానీ మేం ఆశించింది జరగలేదు. నేను నటు‐డిగా ఎదగడానికి సినిమాలు చేస్తున్నాను. అందుకే భిన్నమైన పాత్రలు ఎంచుకుంటాను. 'డాకు మహారాజ్'లో బాలకృష్ణతో నటించిన అనుభవం ఎప్పటికీ మర్చిపోలేను. ఆయన నిజంగానే మాస్ హీరో' అని తెలిపారు.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

## భూభారతి అమలులో భాగంగా రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

**, ఇందిరమ్మ మోడల్ హౌస్ త్వరితగతిన**

**పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.**

**సంగారెడ్డి ఆగస్టు11( సమయం న్యూస్).** :పాపన్నపేట మండలంలో తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ఇందిరమ్మ మోడల్ హౌస్ ని పరిశీలించి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగ హామీలను గుర్తు చేస్తూ BRSV ప్రత్యేక గూగుల్ స్కానర్ పోస్టర్ విడుదల

ఈ రోజు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంటల తారకరామారావు గారి ఆధ్వర్యంలో నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ BRS విద్యార్థి విభాగం ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌ను రాష్ట్ర BRSV కార్యదర్శి శ్రీ రాజేష్ నాయక్ రూపొందించారు. ఎన్నికల ముందు య- ువతను మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన యూత్ డిక్లరేషన్, 420 హామీలు, జాబ్ క్యాలెండర్ వంటి హామీలు నేటికి కేవలం కాగితపు ప్రకటనలగానే మిగిలిన నేపథ్యంలో, కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బహిర్గతం చేయడమే ఈ ప్రచార పోస్టర్ లక్ష్యం. దాదాపు సంవత్సరం కాలం గడుస్తున్నా ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు జల్లిన ప్రభుత్వం ఈరోజు నాటికి కూడా తన హామీలను అమలు చేయలేదని నేతలు విమర్శించారు.ఈ పోస్టర్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోడ్ ద్వారా కాంగ్రెస్ మేనిఫెస్టో, యూత్ డిక్లరేషన్, 420 హామీలు, అలాగే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క చేసిన హామీల వీడియోలు అన్ని ఒకే చోట పొందుపర్చడం జరిగింది. ఈ కోడ్ ద్వారా ప్రజలు నిజాలను తెలుసుకునే వీలుంటుంది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ "ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కన్ను తెరిచి, యువతను మోసం చేసిన తీరును గమనించి, తక్షణమే తమ హామీలను అమలు చేయాలి" అంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగానికి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. యువతను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణలోని టైర్-2 పట్టణాలకు ఐటీ పరిశ్రమను విస్తరించాము- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు అందులో భాగంగా నల్గొండ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, సిద్దిపేటలలో ఐటీ హబ్‌లను బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఇప్పుడు ఆదిలాబాద్ కూడా ఆ జాబితాలోకి చేరింది. చిన్న, మధ్య తరహా ఐటీ కంపెనీల కోసం అవసరమైన సదుపాయాలు కల్పించడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడం, టాస్క్ సెంటర్ల తో యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం ఈ ఐటీ హబ్‌ల ప్రధాన ఉద్దేశ్యం.

## జిల్లా వ్యవసాయ అధికారి వీరు నాయక్ మరణం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సానుభూతిని వ్యక్తం




**భూపాల పల్లి ఆగస్టు11(సమయం న్యూస్) :** సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వీరు నాయక్ సంతాప సభ నిర్వహించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన వీరునాయక్ నెల రోజులనుండి హైదరాబాద్ లోని ప్రముఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారని తెలిపారు.వీరు నాయక్ నిజాయితీ గల అధికారి అని, రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసిన మంచి అధికారిని కోల్పోయామని అన్నారు. వీరునాయక్ సేవలు వ్యవసాయ రంగానికి ఎంతో మేలు కలిగించాయన్నారు. ఆయన మృతి వ్యవసాయ శాఖకు తీరని లోటని పేర్కొంటూ వీరు నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ చేస్తూ జిల్లా యంత్రాంగం తరపున వీరునాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ఇంఛార్జి జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో వేగం పెంచండి

**రాష్ట్ర హౌసింగ్ ఏండి విపి గౌతమ్**

**హన్మకొండ, వరంగల్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ తీరు ను క్షేత్ర స్థాయిలో పరిశీలన**



**వరంగల్, ఆగస్టు11( సమయం న్యూస్)** :ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో వేగం పెంచాలని రాష్ట్ర హౌసింగ్ ఏండి విపి గౌతమ్ అన్నారు. సోమవారం నగరానికి చేరుకున్న ఏం డి బల్దియా పరిధి లోని హన్మకొండ వరంగల్.ప్రాంతాల్లో నిర్మాణాలు కొనసాగుతున్న పలు ఇందిరమ్మ గృహాలను క్షేత్ర స్థాయిలో పర్యటించి సమర్థవంతం గా పూర్తి చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా ఏం డిహన్మకొండ పరిధి లోని 31 వ డివిజన్ న్యూ శాయంపేట వరంగల్ పరిధి 33 వ డివిజన్ పరిధి లో గల ఎస్ ఆర్ ఆర్ తోట ప్రాంతంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని హౌసింగ్ ఎండి క్షేత్రస్థాయిలో పరిశీలించారు, ఈ సందర్భంగా న్యూ శాయంపేట లో పరిశీలించే క్రమం లో హౌసింగ్ ఏం డి మాట్లాడుతూ పి ఎం ఏ వై (ప్రధాన మంత్రి ఆవాస్ యోజన) లో భాగం గా ఓ టి పి ,జియో ట్యాగింగ్ నమోదు ఆశాజనకం గా లేదని వేగం పెంచాలన్నారు. ఎస్ ఆర్ ఆర్ తోట లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పేమెంట్స్ అకౌంట్లో జమ అవుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ఇల్లు మంజూరై ఇప్పటివరకు నిర్మాణం మొదలు పెట్టని వారికి నోటీసులు అందజేసి నిర్మాణం మొదలుపెట్టేలా చూడాలని ఆగస్టు 15 లోగా నిర్మించబోయే ఇళ్లకు మార్కింగ్ ఇవ్వాలని ఆధార్ వెరిఫికేషన్ తో పాటు ఈ ఎం ఈ వై పోర్టల్ లో ఇళ్లకు సమాచారాన్ని నమోదు చేయడం తో పాటు జియో కోఆర్డినేట్స్ తో సమన్వయం చేసుకొని తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. అంతకు ముందు నగరానికి చేరుకున్న రాష్ట్ర హౌసింగ్ ఎండీ నీ మర్యాదపూర్వకం గా కలిసిన బల్దియా కమిషనర్ పూల మొక్క ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి హౌసింగ్ పి డి సిద్దార్థ నాయక్ కార్పొరేటర్ మామిండ్ల రాజు డిప్యూటీ కమిషనర్లు రవీందర్ ప్రసన్న రాణి డి ఈ రవీందర్ తహసీల్దార్ బావు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థులకు ఆల్బొండజోల్ మాత్రలు వేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.





**ఆదిలాబాద్ ఆగస్టు11( సమయం న్యూస్).:** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రం లోని KGBV పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నులిపురుగులు ఎలా వ్యాపిస్తాయో డేమో ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు .

నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రం లోని KGBV విద్యార్థులకు మాత్రలను సోమవారం మధ్యాహ్నం వేశారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1 నుండి 19 ఏళ్ల వయసున్న ప్రతి ఒక్కరికీ నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్య ఆరోగ్యశాఖ తో పాటు సంబంధిత ప్రభుత్వ విభాగాలు , ప్రైవేట్ పాఠశాలలు ,కళాశాలల యాజమాన్యాలు ఈ రొజు మాత్రలు వేయడం జరుగుతుందని, పిల్లలలో నులిపురుగులు ఉండటం వలన వారిలో పోషకాహార లోపం ,రక్తహీనత ,ఆకలి మందగించడం తదితర ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని, వీటివల్ల చదువుపై ఏకాగ్రత కోల్పోతారని అన్నారు.

అన్ని పాఠశాలలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉన్నాయని పిల్లలందరికి కేంద్రాల లోనే మాత్రలు వేయాలని, ఇంటికి తీసుకెళ్లరాదని ఆన్నారు.

జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు 2,06,127 మంది పిల్లలు ఉన్నారన్నారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థల రీజనల్ కో ఆర్డినేటర్లను కార్యక్రమంలో భాగస్వామ్యం తో విజయవంతం చేయాలనీ ఆన్నారు.

మధ్యాహ్నం భోజనం అనంతరం మాత్రలు విద్యార్థులకు వేయాలనీ, ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల వారికి సగం మాత్ర , రెండు సంవత్సరాలు ఆ పై 19 సంవత్సరాల వయసు గల వారికి ఒక పూర్తి మాత్ర నమిలి మింగాలని ఏదైనా కారణంతో 11 వ తేదీన మాత్రలు వేసుకోలేని వారు 18 వ తేదీన తప్పకుండా వేయించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య శాఖాధికారి నరేందర్ రాథోడ్, rbsk, డీఈఓ శ్రీనివాస్, సాధన, తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు జరగాలి

**లబ్ధిదారులు ఆర్థిక భారాన్ని పెంచుకోవద్దు**

**రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్**



**జనగాం ఆగస్టు11( సమయం న్యూస్). :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతమయ్యేలా చూడాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్ అన్నారు జిల్లా లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి ని, అలాగే క్షేత్ర స్థాయి లో ఎదురయ్యే సమస్య లను సోమవారం ఎండీ పరిశీలించారు ముందుగా నిడిగొండ గ్రామం లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి.... పలు విషయాలను అడిగారు

ఇళ్లను ఎప్పుడు ప్రారంభించారు, ఇసుక, మొరం తదితర విషయాల్లో ఏమైన సమస్య లు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు లబ్ధిదారులకు ఆర్థిక భారం తగ్గాలంటే, నిబంధనల ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు జరగాలని సూచించారు.ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు జరిగేలా అధికారులు చూడాలని, తద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భారం తగ్గుతుందని సూచించారు

అనంతరం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎంపీడీఓ, హౌసింగ్ ఏ ఈ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల పురోగతి పైన, క్షేత్ర స్థాయి లో సమస్య లు ఏమైన ఉన్నాయా అని ఎండీ వీపీ గౌతమ్ రివ్యూ చేసారుఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా 5745 ఇళ్లకు మంజూరు ఇవ్వగా.. ఇప్పటి వరకు 4560 ఇల్లు గ్రౌండింగ్ అయ్యాయని.. 1999 బెస్మెంట్ లెవల్, 274 రూఫ్ లెవల్, 166 స్లాబ్ లెవల్ వరకు ఇళ్ల నిర్మాణం అయ్యయన్నారుఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో సందర్శన చేస్తూ... ఇసుక, కంకర తదితర మెటీరియల్ విషయం లో లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా తగు చర్యలు తీసుకున్నమన్నారు అనంతరం ఎండీ మాట్లాడుతూ... హౌసింగ్ అధికారులు తహసిల్దార్, ఎంపీడీవోలతో సమన్వయము చేసుకుంటూ...ఉచితంగా ఇసుక టోకెన్ లు అందిస్తు.. పురోగతి ని సమీక్షించాలన్నారు కంకర, ఐరన్, సిమెంటు, ఇటుకలు ఇతర సామాగ్రి నిర్ణిత ధరలకే అందించేలా మండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు మేస్త్రీలు కూడా నిర్ధారిత రుసుమును మాత్రమే తీసుకునేలా చూడాలన్నారు క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారులబ్ధిదారుల ఆధార్ నెంబర్ కు లింక్ అయిన బ్యాంక్ ఖాతాలోకి దశల వారీగా బిల్లు మొత్తం జమవుతుందన్నారు సిబ్బంది కొరత సమస్య ను ఎండీ దృష్టి కి తీసుకెళ్లగా... ప్రతీ 500 ఇళ్ళకి ఒక ఏ ఈ ఉండేలా త్వరలోనే కేటాయిస్తామన్నారు కలెక్టరెట్ కి వచ్చిన ఎండీ ముందుగా ప్రవేశం లో ఉన్న ఫోటో గ్యాలరీ ని సందర్శించి జిల్లా కి సంబందించిన అన్ని రకాల సమాచారాన్ని ఫోటో ల రూపంలో చక్కగా ఆరెంజ్ చేసారని అభినందించారు ఈ సమావేశం లో హౌసింగ్ పీడీ మాత్రు నాయక్, అన్ని మండలాల ఎంపీడీఓ లు, ఏ. ఈ లు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ సంకల్పాన్ని కొనసాగిస్తుందని ఆశిస్తున్నాను:కేటీఆర్

- **అసమర్థ కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ఆర్థిక సంక్షోభం-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారకరామారావు**
- **మిగులు బడ్జెట్ లో ఉండాల్సిన తెలంగాణ ఆర్థిక వ్యవస్థను కాంగ్రెస్ ఖతం పట్టించింది**
- **కాగ్ నివేదికతో రేవంత్ ప్రభుత్వ అసమర్థత మరోసారి బయటపడింది**



**హైదరాబాద్ ఆగస్టు11( సమయం న్యూస్):** కాంగ్రెస్ పాలనలో తెలంగాణ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కే. తారకరామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీల అమలు సంగతేమో కాని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీగా ఖతం పట్టించిందని మండిపడ్డారు. కాగ్ ఇచ్చిన తాజా నివేదికలోని అంశాలను ప్రస్తావించిన కేటీఆర్, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారిందని విమర్శించారు.

**అప్పుల్లో తెలంగాణ.. లోటు బడ్జెట్‌తో ఆందోళన**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తలకిందులైందని కేటీఆర్ ఆరోపించారు. కాగ్ నివేదిక ప్రకారం, రాష్ట్ర ఆదాయం పడిపోవడంతో పాటు అప్పులు భారీగా పెరిగాయన్నారు. మిగులు బడ్జెట్‌తో ప్రారంభమైన తెలంగాణ, ఇప్పుడు 10,583 కోట్ల రెవెన్యూ లోటును ఎదుర్కోవడం కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనమని కేటీఆర్ మండిపడ్డారు. పన్నేతర ఆదాయం కూడా దారుణంగా పడిపోయిందని, బడ్జెట్‌లో అంచనా వేసిన దానిలో కేవలం 3.37 శాతం మాత్రమే వసూలు అయిందని తెలిపారు.

**నిధులు ఎటు పోతున్నాయి?**

అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి ప్రతీ రోజు అప్పు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరంలో ఇప్పటికే 20,266 కోట్లు అప్పుగా తీసుకుందని కేటీఆర్ తెలిపారు. వార్షిక లక్ష్యంలో ఇది 37.5 శాతం అన్న కేటీఆర్, కొత్తగా ఏ రోడ్లు వేయకుండా, ఒక్క ప్రాజెక్టు కూడా ప్రారంభించకుండా, విద్యార్థులకు కనీసం మంచి భోజనమైనా పెట్టకుండా ఈ నిధులను ఏం చేస్తున్నారని ప్రభుత్వాన్ని నిలదీశారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఆటో-పైలట్‌లో ఉందని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు ఈ పరిస్థితిపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి ప్రభుత్వం దగ్గర ఎలాంటి ప్రణాళిక ఉందో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.